


19వ వసంతంలోకి ...

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

గ్రేటర్ హైదరాబాద్

గురువారం 5 ఫిబ్రవరి 2026 పేజీలు 12


## ఏసీబీ వలకు చిక్కిన

# కూకట్‌పల్లి అవినీతి తిమింగలం

### రూ.15 లక్షల లంచం తీసుకుంటూ జీహెచ్ఎంసీ ఎస్ఈ పి.చిన్నారెడ్డి అరెస్ట్

### బిల్లుల క్లియరెన్స్ పేరుతో భారీ లంచం



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : కూకట్‌ప ల్లిలో అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) అధికారుల చేతికి భారీ అవినీతి వ్యవహారం చిక్కింది. కూకట్‌పల్లి జోనల్ కార్యాలయంలో సూపరింటెండింగ్ ఇంజ నీర్ పి.చిన్నారెడ్డి లంచం తీసుకుంటూ ఏసీబీ అధికారులకు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుబడ్డారు. ఏసీబీ అధికారులు వెల్లడించిన వివరాల ప్రకారం కూకట్‌పల్లి జోనల్ కమిషనర్ పరిధిలోని అల్వాల్, కూకట్ పల్లి, మూసాపేట్ సర్కిళ్లలోని చెరువుల్లో గుర్రపుడెక్క తొలగింపు, పూడికతీత పనులను ఓ కాంట్రాక్టర్ నిర్వహించాడు. ఈ పనులకు సంబంధించి తనకు రావాల్సిన రూ.1 కోటి 40 లక్షల బిల్లుల విడుదల కోసం సూపరింటెండింగ్ ఇంజనీర్ చిన్నారెడ్డిని కాంట్రాక్టర్ సంప్రదించాడు. ఈ బిల్లులను క్లియర్ చేయాలంటే రూ.40 లక్షలు లంచంగా ఇవ్వాలని చిన్నారెడ్డి డిమాండ్ చేసినట్లు ఏసీబీ అధికారులు తెలిపారు. అంత మొత్తాన్ని ఇవ్వలేనని కాంట్రాక్టర్ చెప్పడంతో, రూ.30 లక్షలకు తగ్గేది లేదని చిన్నారెడ్డి స్పష్టం చేశాడని తెలిపారు. చివరకు ఆ మొత్తాన్ని విడతల వారిగా ఇవ్వడానికి కాంట్రాక్టర్ అంగీకరించినట్లు విచారణలో తేలింది. ఈ నేపథ్యంలో కాంట్రాక్టర్ ఏసీబీ అధికారులను ఆశ్రయించి ఫిర్యాదు చేయగా, పక్కా ప్రణాళికతో వలపన్నిన అధికారులు నేడు మొదటి విడతగా రూ.15 లక్షల లంచాన్ని చిన్నారెడ్డి వద్ద కంప్యూటర్ ఆపరేటర్‌గా పని చేస్తున్న ప్రవీణ్ చేతికి అందజేస్తుండగా రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు రంగారెడ్డి రేంజ్ ఏసీబీ డీఎస్పీ ఆనంద్ కుమార్ తెలిపారు. ఈ వ్యవహారంలో మరింత మంది పాత్ర ఉందా అనే కోణంలో కూడా విచారణ కొనసాగుతున్నట్లు సమాచారం.

# మూసీలోకి మురుగు చేరకుండా కట్టడి

- మూసీ ప్రక్షాళన.. పునరుజ్జీవనం కోసం ఎస్టీపీ ప్రాజెక్టు
- ఎస్టీపీల సివిల్ పనుల్లో వేగం పెంచాలి
- కొత్త ఎస్టీపీల పనులను సందర్శించిన జలమండలి ఎండీ అశోక్ రెడ్డి




హైదరాబాద్ మేజర్ న్యూస్ ( సిటీ ప్రతినిధి): హైదరాబాద్ నగరాన్ని పరిశుభ్రంగా ఉంచడంతో పాటు కాలుష్య రహితంగా మార్చేందుకు మూసీ ప్రక్షాళన.. పునరుజ్జీవనం కోసం నిర్మాణ తలపెట్టిన మురుగు నీటి శుద్ధి కేంద్రాల ప్రారంభ పనులల్లో వేగం పెంచాలని ఎండీ అశోక్ రెడ్డి ఆదేశించారు. నూతనంగా అమృత్- 2.0 పథకంలో భాగంగా నిర్మించే 39 ఎస్టీపీల ప్రాజెక్టు లో భాగంగా నిర్మిస్తున్న నార్సింగిలో నిర్మిస్తున్న 34.5 ఎమ్మెల్డీల సామర్థ్యం కలిగిన ఎస్టీపీ పనులను బుధవారం ఆయన పరిశీలించారు. ప్యాకేజ్-1లో భాగంగా నార్సింగిలో నిర్మిస్తున్న ఎస్టీపీ పనుల పురోగతిని ఆయన అధికారులు, నిర్మాణ సంస్థ ప్రతినిధులను అడిగి తెలుసుకున్నారు. మూసీ పరిసర ప్రాంతాలను పరిశీలించిన ఎండీ.. ఎస్టీపీ నిర్మాణం జరుగుతున్న సమయంలో పక్కనే ఉన్న మూసీకి ఎలాంటి నష్టం లేకుండా చూడాలని సూచించారు. సమీప కాలనీల నుంచి మూసీలోకి మురుగు చేరే పాయింట్లను గుర్తించాలని అధికారులను ఆదేశించారు. ఈ మురుగు మూసీలో చేరకుండా, నది ఇరువైపు ఉన్న పైపు లైన్లను అనుసంధానం చేసి కొత్తగా నిర్మిస్తున్న ఎస్టీపీలోకి మళ్లించాలని ఆదేశించారు. అలాగే ఎస్టీపీ క్యాచ్‌మెంట్ ప్రాంతాలైన కోకాపేట, నార్సింగిలతో పాటు ఎగువన, సమీప ప్రాంతాల్లో ఉత్పన్నం అయ్యే మురుగును కొత్తగా నిర్మిస్తున్న ఎస్టీపీలోకి మళ్లించడానికి ఆయా ప్రాంతాల్లో సీవరేజ్

మిగతా 2లో

# గుడిసె వాసుల జోలికొస్తే సహించేది లేదు

### మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్



అమీర్ పేట,మేజర్ న్యూస్:సనత్ నగర్ నియోజకవర్గం పరిధిలోని దాసారం బస్తీ గుడిసెవాసులపై జరిగిన దాడి ఘటన స్థానికంగా కలకలం రేపింది. బుధవారం కొందరు ప్రైవేట్ వ్యక్తులు బస్తీవాసులపై భౌతిక దాడులకు పాల్పడటంతో పాటు వారిని భయభ్రాంతులకు గురిచేశారు.ఈ విషయం తెలుసుకున్న వెంటనే మాజీ మంత్రి, ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ సంఘటన స్థలానికి చేరుకున్నారు. గాయపడిన బాధితులను పరామర్శించి వారికి ధైర్యం చెప్పారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మీరు ఎవరికీ భయపడాల్సిన అవసరం లేదు, మీకు నేను అండగా ఉంటాను అని వారికి భరోసా కల్పించారు.సుమారు 30 ఏళ్లుగా ఇక్కడే నివాసం ఉంటున్న నిరుపేదలను అక్రమంగా ఖాళీ చేయించేందుకు కొంతమంది భూకబ్జాదారులు కుట్రలు చేస్తున్నారని ఆరోపించారు.ఇందులో భాగంగానే దాడులకు తెగబడ్డారని ఆయన ఈ సందర్భంగా ఆవేదన వ్యక్తం చేశారు.

మిగతా 2లో

## సామాజిక సమానత్వ-న్యాయం ద్వారానే

# అన్ని వర్గాలు అభివృద్ధి చెందుతాయి

### జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి




సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః సామాజిక సమానత్వం,న్యాయంద్వారానే అన్ని వర్గాలు అభివృద్ధి చెందుతాయని హైదరాబాద్ జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి అన్నారు. బుధవారం అంబర్‌పేట్‌లోని ప్రభుత్వ బి.సి. బాలికల వసతి గృహంలో బి.సి. సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో "తెలంగాణ సామాజిక న్యాయ దినోత్సవం"

మిగతా 2లో

# ది బెస్ట్ ఆంకాలజిస్టు అవార్డులు-2026 ప్రదానం



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : క్యాన్సర్ నిర్మూలనతో పాటు వ్యాధి బారిన పడినవారిలో ఆత్మస్థైర్యాన్ని పెంపొందించాల్సిన అవసరం ఉందని ఉస్మానియా యూనివర్సిటీ రిజిస్ట్రార్ జి నరేష్ రెడ్డి తెలిపారు. తెలంగాణ మేధావుల ఫోరం రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో నారాయణగూడ లోని రాజా బహదూర్ వెంకట్రామన్ రెడ్డి మహిళా కళాశాల ఆడిటోరియంలో ప్రపంచ క్యాన్సర్ నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకుని క్యాన్సర్ వ్యాధిపై అవగాహన, నియంత్రణ కార్యక్రమం నిర్వహించారు.ప్రభుత్వ ఎంఎన్‌జే క్యాన్సర్ ఆసుపత్రి ప్రొఫెసర్, హెచ్ఓడీ ప్రొఫెసర్ రఘు రామన్ మాట్లాడుతూ క్యాన్సర్ యొక్క సాధారణ లక్షణాలు ఆకలి లేకపోవడం, అలసట, తలనొప్పి, హిమోగ్లోబిన్ తగ్గిపోవడం, ఈఎస్ఆర్ పెరగడం, బరువు తగ్గడం వంటి వాటిని ఉదాహరణలతో వివరించారు.నిజామ్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (నిమ్స్) ఆంకాలజీ విభాగం ప్రొఫెసర్, హెచ్ఓడీ ప్రొఫెసర్ సదాశివుడు మాట్లాడుతూ ధూమపానం, మద్యపానం, పాన్‌మసాలా, గుట్కా, కొవ్వు ఎక్కువగా పెరగడం వల్ల క్యాన్సర్ వచ్చే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని తెలిపారు.ప్రభుత్వ ఎంఎన్‌జే ఆసుపత్రి సీనియర్ ప్రొఫెసర్ గాయత్రి పలాట్ మాట్లాడుతూ పండ్లు, కూరగాయలు, తృణధాన్యాలు, ఆకుకూరలు అధికంగా తీసుకోవాలని, ప్రతిరోజూ ధ్యానం, యోగా, నడక, వ్యాయామం చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ జి. అచ్యుతాదేవి,లయన్స్ రమాదేవి రెడ్డి, లయన్స్ ప్రేమ్‌చంద్ మునోత్ జైన్, ఉస్మానియా యూనివర్సిటీ రిసెర్చ్ స్కాలర్ డాక్టర్ రవితేజ, సంస్థ అధ్యక్షులు డాక్టర్ రాజనారాయణ ముదిరాజ్ పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా క్యాన్సర్ నివారణకు విశేషంగా కృషి చేస్తున్న తెలంగాణ రాష్ట్రానికి చెందిన డాక్టర్లు ప్రొఫెసర్ ఆర్. రఘురామన్, ప్రొఫెసర్ గాయత్రి పలాట్ , ప్రొఫెసర్ సదాశివుడుకు ది బెస్ట్ ఆంకాలజిస్టు అవార్డు--2026ను ప్రశంసా పత్రం, శాలువా, మెమెంటో, పూలమాలతో ఘనంగా సన్మానించి అవార్డులు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా కళాశాల విద్యార్థులు క్యాన్సర్ వ్యాధి లక్షణాలపై నినాదాలు చేస్తూ భారీ ర్యాలీ నిర్వహించి ప్రజలను జాగ్రత్తపరిచారు.ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు, డాక్టర్ ఏ.సి.హెచ్. ప్రద్యుత, డాక్టర్ జి. విజయలక్ష్మి, డాక్టర్ రుమిలా సీతారామన్, కోఆర్డినేటర్లు జి. వేణుగోపాల్, ఆరెకటిక బిమ్మకారి సూర్య కుమారి సాక్షి బోరా తదితరులు పాల్గొన్నారు. ఈ ఈ ప్రపంచ క్యాన్సర్ దినోత్సవం చైతన్య పురి లోని రక్షక ఆసుపత్రి సౌజన్యంతో జరిగినట్లు తెలిపారు



రాష్ట్ర తొలి పర్యటన సందర్భంగా శంషాబాద్‌లోని ఆర్జీఐఏ విమానాశ్రయానికి వచ్చిన భారతీయ జనతా పార్టీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబీన్‌కు కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డి, ఎంపీ కె. లక్ష్మణ్ స్వాగతం పలికారు. ఈ సందర్భంగా తెలంగాణ బీసీ కమిషన్ మాజీ చైర్మన్ వకుళాభరణం కృష్ణ మోహన్ రావు తదితరులు పాల్గొన్నారు.....
**సోమాజిగూడ /మేజర్ న్యూస్ :**

# గుడిసె వాసుల జోలికొస్తే సహించేది లేదు

**మొదటి పేజీ తరువాయి :**
ఈ ఘటనపై తీవ్రంగా స్పందించిన ఎమ్మెల్యే తలసాని,వెంటనే ఎస్సార్ నగర్ సీఐ శ్రీనివాస్ రెడ్డితో మాట్లాడారు.దాడులకు పాల్పడిన వ్యక్తులను తక్షణమే గుర్తించి వారిపై కఠినమైన సెక్షన్ల కింద కేసులు నమోదు చేయాలని ఆదేశించారు.సామాన్య ప్రజలపై దౌర్జన్యం చేసే సంస్కృతిని సహించేది లేదని స్పష్టం చేశారు.గత మూడు దశాబ్దాలుగా ఇక్కడే జీవనం సాగిస్తున్న వీరిని ఖాళీ చేయించే ప్రయత్నం చేస్తున్నారన్నారు. ఈ విలువైన భూమిని ఆక్రమించుకోవాలనే దురాశతోనే కొంతమంది వ్యక్తులు పదేపదే ఇలాంటి దాడులకు,వేధింపులకు పాల్పడుతున్నారని పోలీసుల దృష్టికి తీసుకెళ్లారు.

బాధితులకు న్యాయం జరిగే వరకు బీఆర్ఎస్ పార్టీ తరపున పోరాటం కొనసాగిస్తామని ఆయన ప్రకటించారు. చట్టపరమైన రక్షణను ప్రస్తావిస్తూ, గుడిసె వాసులను ఖాళీ చేయించవద్దని ఇటీవల కోర్టు జారీ చేసిన 'స్టే ఆర్డర్' పత్రాలను తలసాని స్వయంగా సీఐకి అందజేశారు.కోర్టు ఉత్తర్వులు అమలులో ఉన్నప్పటికీ, వాటిని ధిక్కరించి దాడులు చేయడం చట్టవిరుద్ధమని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ నామన శేషుకుమారి,సనత్ నగర్ డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు కొలన్ బాల్ రెడ్డి, సురేష్ గౌడ్, ప్రవీణ్ రెడ్డి, కరుణాకర్ రెడ్డి, పీయూష్ గుప్తా, కూతురు నర్సింహ, బలరాం, ఖలీల్, రాజేష్ ముదిరాజ్, హరిసింగ్, బాలరాజ్, జమీర్, శేఖర్ తదితర ముఖ్య నేతలు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మూసీలోకి మురుగు చేరకుండా కట్టడి



**మొదటి పేజీ తరువాయి :**(ట్రంక్ మెయిన్స్, సబ్ మెయిన్స్ నిర్మాణం కోసం ప్రణాళికలు రూపొందించాలని ఆదేశించారు. ఈ మళ్లింపు పనుల కోసం జీహెచ్ఎంసీ, నీటిపారుదల శాఖల అధికారులతో సమన్వయం చేసుకుంటూ పనులు పూర్తి చేయాలన్నారు. అలాగే ఎస్టీపీ పనులు నిరంతరం పాటు జరిగేలా చూడాలని ఆయన ఆదేశించారు. ఇందుకు తగ్గట్లుగా కార్మికులు, యంత్రాలు, నిర్మాణ సామాగ్రిని సమకూర్చుకోవాలని ఆయన సూచించారు. నిర్మాణం జరుగుతున్న ప్రాంతంలో తగు రక్షణ చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు.
నిర్ణీత సమయంలో పనులు 100 శాతం పూర్తి చేసి ఈ ఏడాది చివరి కల్లా ఎస్టీపీల నిర్మాణం పూర్తి చేసే లక్ష్యంతో వేగంగా పనులు జరపాలని సూచించారు. ఎస్టీపీల నిర్మాణంలో రక్షణ చర్యలు కచ్చితంగా పాటించేలా చూడాలని ఆదేశించారు. కార్మికులు తప్పనిసరిగా రక్షణ పరికరాలు ఉపయోగించాలన్నారు. నిర్మాణాలు జరుగుతున్న ప్రాంగణాల చుట్టూ బారికేడ్లు ఏర్పాటుచేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జలమండలి ప్రాజెక్ట్ డైరెక్టర్ టీవీ శ్రీధర్, సీజీఎంలు పద్మజ, వాస సత్యనారాయణ, జీఎం, నిర్మాణ సంస్థల ప్రతినిధులు, సైట్ ఇంజనీర్లు పాల్గొన్నారు.ఓఆర్ఆర్ పరిధిలోని మున్సిపాలిటీలు, మున్సిపల్ కార్పొరేషన్ ప్రాంతాల్లో ప్రభుత్వం అమృత్- 2.0 పథకంలో భాగంగా రూ.3,849.10 కోట్ల వ్యయంతో మురుగు శుద్ధి కేంద్రాల నిర్మాణానికి పనులు ప్రారంభించింది.

**ఎస్టీపీ ప్రాజెక్టు స్వరూపం:**
మొత్తం ఎస్టీపీల సంఖ్య: 39 మొత్తం సామర్థ్యం:లి 972 ఎమ్మెల్డీలు వ్యయం రూ.3,849.10 కోట్లు **ఎస్టీపీల నిర్మాణ ప్రాంతం.. సామర్థ్యాలు:** మొత్తం 39 ఎస్టీపీలు అమీన్‌పూర్, తెల్లాపూర్, ఇక్రిసాట్, ఉప్పేబావి, బాచుగూడ, తిమ్మక్క చెరువు, గాంధీ గూడెం, పీర్జాదిగూడ, నాగారం, నర్సింగి (ఓఆర్ఆర్), సాంగం (బాపూఘాట్), హైదర్‌షాకోట, ఫతే నగర్, చిత్రాపురి కాలనీ, హైదరాబాదు పబ్లిక్ స్కూల్, మీర్‌పేట్, మసాబ్ చెరువు, కాప్రా, రవిర్యాల్, బొంగులూరు వంటి ప్రాంతాలలో నిర్మాణం.
**ప్యాకేజీ- :** మొత్తం ఎస్టీపీల సంఖ్య: 16 మొత్తం సామర్థ్యం:లి 493.50 ఎమ్మెల్డీలు వ్యయం రూ.1878.55 కోట్లులి
**ప్యాకేజీ-** మొత్తం ఎస్టీపీల సంఖ్య:లి 22 మొత్తం సామర్థ్యం: 471.50ఎమ్మెల్డీలు వ్యయం రూ.1906.44 కోట్లులి
మరో ఎస్టీపీ పిపిపి మోడ్ (పటేల్ చెరువు): వ్యయం రూ.64.11 కోట్లు మొత్తం ఎస్టీపీల సంఖ్య: 1

# సామాజిక సమానత్వ-న్యాయం ద్వారానే అన్ని వర్గాలు అభివృద్ధి చెందుతాయి

**మొదటి పేజీ తరువాయి :**కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రసంగించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సమాజంలోని అన్ని వర్గాలకు సమాన అవకాశాలు కల్పించడమే ఈ దినోత్సవ ముఖ్య ఉద్దేశ్యమన్నారు. అందరు ఐక్యంగా ఉంటూ ఒకరినొకరు సహకరించుకుంటూ సమాజాన్ని గొప్పగా తీర్చిదిద్దాలని ఆమె ఆకాంక్షించారు. విద్యార్థులు గొప్ప ఆశయంతో ముందుకు వెళ్ళాలని,బాలికలు ఉన్నత విద్యను అభ్యసించి ఉన్నత స్థానాలకు చేరుకోవాలన్నారు. జిల్లా బి.సి. సంక్షేమ శాఖ ఉప సంచాలకులు జి. ఆశన్న మాట్లాడుతూ అన్ని వర్గాలు అభివృద్ధి చెందినప్పుడే దేశ అభివృద్ధి సాధ్యమవుతుందని, విద్యార్థులు ప్రశ్నించే తత్వాన్ని అలవర్చుకోవాలన్నారు. ఈ సందర్భంగా ఎస్సీ,ఎస్టీ,బి.సి.,దివ్యాంగులు,మైనార్టీ శాఖల అ విద్యార్థులు వ్యాస రచన పోటీల్లో పాల్గొన్న వారిని జిల్లా కలెక్టర్ ఘనంగా సత్కరించి, మెమోంటోలను అందజేశారు. ఈ కార్యక్రమంలో సాంఘిక సంక్షేమ శాఖ ఉప సంచాలకులు ప్రవీణ్ కుమార్‌రెడ్డి, గిరిజన సంక్షేమ అధికారి ఆర్. కోటాజీ, దివ్యాంగుల శాఖ ఏ.డి. రాజేందర్, తహసిల్దార్ శ్రీదేవి, ఆర్.సి.ఓ. లు,సి. డి.పి.వోల,వార్డెన్లు,వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

**IN THE COURT OF THE HON'BLE PRINCIPAL DISTRICT AND SESSIONS JUDGE, RANGAREDDY DIST: AT: LB NAGAR**
O.S.N0. 507 OF 2025
BETWEEN:
Smt. Ileny Nirmala Devi & Others
... Plaintiffs
And
The Tahasildar& another Saroornagar Mandal, Rangareddy Dist. ..defendants
To
ALL CONCERNED (TO WHOM SO EVER IT MAY CONCERN)
Please take notice that the above plaintiffs, Ileny Nirmala devi & Others filed O.S. NO: 507 of 2025 on the file of the Principal District and Sessions Judge, RANGAREDDY DIST At: LB NAGAR, Seeking to declare them as legal heirs being the wife and children of deceased late IlenyThirupathi Rao who expired on 03.06.2025, leaving the schedule of properties as his estate and The Hon'ble Court was pleased to order notice to All Concerned and posted the matter to 12-03-2026.
Therefore, it is hereby informed that the general public, if any one being interested or claims in respect of deceased IlenyThirupathi Rao and his estate, may appear before the Hon'ble PRINICIPAL DISTRICT AND SESSIONS JUDGE RANGAREDDY DIST At: LB NAGAR, on 12-03-2026 at 10.30 a.m, failing which, the matter will be decided in your absence.
SCHEDULE OF PROPERTY "A"
All that the piece of plot No. 636, in survey no. 33 & 34 admeasuring 300 Sq. Yds., situated at Meerpet Village, Jillelguda Grmapanchayat, Saroorngar Mandal, RangareddyDist bounded by:
NORTH : Plot No. 635. 'SOUTH : 30" Road. EAST : Plot No. 637. WEST : Open place.
SCHEDULE OF PROPERTY "B"
All that the piece parcel of the open land bearing plot No. 77 & 78 admeasuring 167 sq. yds., each in all 334 Sq. Yds ., in survey no. 198 & 199 / A Situated at Sahebnagar Kalan Village, Hayathnagar Mandal, Rangareddy Dist under ward No.5, Block No. 2 of L. B. Nagar Municipality, is bounded by: NORTH : Plot NO.79. SOUTH : Plot No. 76. EAST : 30" Road. WEST : Plot No. 51 and 52.
SCHEDULE OF PROPERTY "C"
All that the Flat bearing No.713, in 7th Floor, of "Kosuri Venkatramaraju " ASHRAYA AWAS" having plinth area of 2026 sq.ft., including common areas and balconies, along with Two car parking areas of each 100 Sq. ft., at Cellar/ Still Floor and with an undivided share of land admeasuring 60.34 sq. yards., or 50.45 Sq . mtrs., out of 6108 sq. Yards of 5106.89 sq Mtrs., of open land & plot Nos. 37,38, 40 41 & 42 (i.e. 3420 Sq Yards of open land bearing House Nos. 3-1-161 & 3-1-162 , 422 Sq Yards of Plot No , 37,1000 Sq Yards of Plot Nos. 38 & 39, 844 Sq Yards of Plot Nos 40 &41 & 422 sq Yards of plot no 42), in survey no. 40 &40 part, situated at Gowtham Nagar, Bahaduraguda Village, Saroornagar Mandal Rangareddy District, under ward No.3, Block No.1, of L.B.Nagar Circle-4 of L.B.Nagar zone of Greater Hyderabad Municipal Corporation, Telangana state, is bounded by: BOUNDARIES FOR ENTIRE LAND NORTH : 40' WIDE ROAD. SOUTH : 30' WIDE ROAD. EAST : ASHRAYA APARTMENT. WEST : 40' WIDE ROAD.
**BOUNDARIES FOR FLAT**
NORTH OPEN TO SKY AND FLAT NO.714. SOUTH : OPEN TO SKY , LIFT AND FLAT NO. 712 EAST : COMMON CORRIDOR. WEST : OPEN TO SKY.
**A. BALAKISHAN RAO,** ADVOCATE
3-4-485/1, Flat No. B, Barkatpura, Hyderabad. Cell: 9440603468

# ఆలయ భూమిని స్వాధీనం చేసుకున్న దేవాదాయ ధర్మదాయ శాఖ

▶▶ చీకటి మాటున దాడి చేసాము అనడం అవాస్తవం ▶▶ కోర్టు తీర్పు మేరకే పని చేసాం ▶▶ ఎండోమెంట్ పరిధిలో భూమిని ఆక్రమిస్తే ఉపేక్షించేది లేదు- ఎండోమెంట్ అసిస్టెంట్ కమిషనర్ టి శేఖర్ ▶▶ నోటీసులు జారీ చేసాం - సమయమిచ్చాం - స్వాధీన పరచుకున్నాం : ఈవో లావణ్య



కర్మన్ ఘాట్, మేజర్ న్యూస్ : న్యాయస్థానం తీర్పు మేరకే శ్రీ కర్మన్ ఘాట్ ధ్యానాంజనేయ స్వామి ఆలయ భూమిని స్వాధీన పరచుకున్నామని దేవాదాయ ధర్మదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ టి శేఖర్ తెలిపారు. బుధవారం కర్మన్ ఘాట్ ధ్యానాంజనేయ స్వామి ఆలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ చీకటి మాటున దాడి చేసి స్వాధీనపరుచుకున్నాం అనడంలో వాస్తవం లేదని, ముందస్తుగా నోటీస్ ఇచ్చి స్పందించకపోవడం వల్లనే కోర్టు ఆదేశాల మేరకు పూర్తి భద్రతతో ఎండోమెంట్ పరిధిలోని భూమిని స్వాధీనపరుచుకున్నామని తెలిపారు. దేవాదాయ ధర్మాదాయ వారి ఉత్తర్వులు ఎల్ డిష్.నెంబర్ డి.3/47491/08, 8 16-06-2009 2 ఆర్ సి నెంబర్ ఈ /1769/09, 30-11-2009 అనుసరించి శ్రీ బాన్సురివాల క్రిష్ణ మందిరము, సైదాబాద్ గ్రా, మం, రంగారెడ్డి జిల్లా దేవాలయమును శ్రీ కర్మన్ ఘాట్ హనుమాన్ దేవస్థానమునకు దత్తత దేవాలయముగా కేటాయించినట్లు పేర్కొన్నారు అట్టి ఉత్తర్వులను అనుసరించి శ్రీ బాన్సురివాల క్రిష్ణ మందిరము నిర్వహణ మరియు సదరు ఆలయానికి సంబంధించిన భూముల విషయమును శ్రీ కర్మన్ ఘాట్ హనుమాన దేవస్థానము ద్వారా నిర్వహించబడుచున్నది. సైదాబాద్ గ్రామములోని సర్వే నెం.110లో విస్తీర్ణము ఎ.2-34 గుం.లు భూమి దత్తతగా కేటాయించబడిన సదరు దేవాలయమునకు చెందిన ఈనాం భూమి ఉందని, మరియు దానికి సంబంధించిన ఎంట్రీలు సెక్షన్ 43 మరియు సెక్షన్ 38 రిజిస్టరులో స్పష్టంగా పేర్కొనబడినట్లు తెలిపారు. ప్రస్తుతము యున్న ఇండ్ల యజమానుల విక్రేతకు చట్టవిరుద్ధంగా జారీచేసి యుండిన ఆక్యుపెన్సీ రైట్స్ సర్టిఫికెట్ ను రద్దు చేసి ఆలయానికి అనుకూలంగా కేస్ నెం. బి/1709/2012, తేది 14-06-2013లో ఆర్ డి ఓ , హైదరాబాదు డివిజన్ ద్వారా ఓ ఆర్ సి జారీ చేయబడిందన్నారు . ఆలయ భూముల పరిరక్షణలో భాగంగా ప్రస్తుతము యున్న ఇండ్ల యజమానులపై గౌరవ ఎండోమెంట్ ట్రిబ్యునల్ నందు (21) ఓ ఏ కేసులు దాఖలు చేయగా వాటిలో (10) ఓ ఏ . కేసులలో 17-03-2020లో దేవస్థానమునకు అనుకూలంగా తీర్పు రాగా వాటిపై సదరు (10) ఇండ్ల యజమానులు హైకోర్టులో సీఎంఏ లు దాఖలు చేసుకొన్నారు. అట్టి సీఎంఏ లలో (9) ఇండ్ల యజమానులు కేసు తుది ఉత్తర్వుల వరకు రూ.3,500/- ప్రతి నెల చొప్పున దేవస్థానమునకు అద్దెగా చెల్లించాలని మధ్యంతర ఉత్తర్వులు జారీ చేశారు. (1) సీఎంఏ లో ఎలాంటి ఉత్తర్వులు లేని కారణంగా సదరు ఇంటిని దేవస్థానము ద్వారా స్వాధీనము చేసుకోవడం జరిగినది. గౌరవ హైకోర్టు మధ్యంతర ఉత్తర్వుల ప్రకారముగా 2021 సం నుండి (9) ఇండ్ల యజమానులు మాత్రము దేవస్థానమునకు ప్రతి నెల రూ.3500/- చొప్పున చెల్లించి రశీదులు తీసుకుంటున్నారన్నారు.(21) ఓ.ఏ . కేసులలో మిగిలిన (11) కేసులపై సమగ్ర విచారణ అనంతరము తేది 31-10-2025 రోజున గౌరవ ఎండోమెంట్ ట్రిబ్యునల్ దేవస్థానమునకు అనుకూలంగా తీర్పు ఇస్తూ తీరు తేదీ నుండి (3) నెలల కాలములో ఇండ్లు ఖాళీ చేసి దేవస్థానమునకు స్వాధీనము చేయవలసినదిగా ఇండ్ల యజమానులను ఆదేశించినట్లు తెలిపారు. దేవస్థానము ద్వారా కూడా వారికి సదరు తీర్పు ప్రతులను పోస్టు ద్వారా పంపుతూ నిర్ణీత (3) నెలల కాలములో సదరు ఇండ్లను ఖాళీ చేసి దేవస్థానమునకు స్వాధీనము చేయవలసినదిగా నోటీసులు జారీ చేయడం జరిగిందన్నారు. ఈ కానీ నిర్ణీత (3) నెలల కాలపరిమితి 31-01-2026 నాటికి ముగిసిననూ ఎండోమెంట్ ట్రిబ్యునల్ ఉత్తర్వుల ప్రకారముగా ఇండ్లను దేవస్థానమునకు స్వాధీనము చేయడం గానీ, న్యాయస్థానము ద్వారా ఎండోమెంట్ ట్రిబ్యునల్ ఉత్తర్వులపై స్టే ఉత్తర్వులు పొందడం గానీ జరుగనందున విధి నిర్వహణలో భాగంగా ఎండోమెంట్ ట్రిబ్యునల్ ఉత్తర్వుల అమలు పరచవలసిన బాధ్యత యున్నందున తేది 02-02-2026 రోజున ఎండోమెంట్ ట్రిబ్యునల్ ఉత్తర్వుల్లో పేర్కొన్న విధంగా పోలీసు శాఖ ద్వారా ఏర్పాటు చేయబడిన బందోబస్తు మధ్య, దేవాదాయ శాఖ సహాయ కమీషనరు, వారి కార్యాలయ ఇని స్పెక్టర్లు, ఇతర కార్యనిర్వహణాధికారులు, సిబ్బంది ద్వారా చట్టా ప్రకారముగా (11) ఇండ్లను ఖాళీ చేయించి సహాయ కమీషనరు, దేవాదాయ శాఖ, హైదరాబాదు వారి దేవస్థానమునకు స్వాధీనము చేయడం జరిగిందని పేర్కొన్నారు. ఎలాంటి రాజకీయ ప్రమేయం లేదు : ఇండ్ల స్వాధీన ప్రక్రియలో ఎలాంటి దురుద్దేశము గాని, రాజకీయ ప్రోద్బలం గానీ మరియు ఇతరత్రా వత్తిళ్ళు గానీ లేవు. ఎండోమెంట్ ట్రిబ్యునల్ ఉత్తర్వుల మేరకు మాత్రమే పుర్తి చట్టబద్దంగా స్వాధీనము చేసుకోవడం జరిగినది. ఇట్టి విషయమ దేవాదాయ శాఖ ఉన్నతాధికారులకు కూడా తెలియపరచనైనదని ఆలయ ఈవో లావణ్య పేర్కొన్నారు. దేవదాయ ధర్మాదాయ శాఖ లెక్కల ప్రకారం కర్మన్ఘాట్ శ్రీ ధ్యానంజయ స్వామి ఆలయ సుమారు 12 ఎకరాలు ఉన్నదని, దానిలో ఏడు ఎకరాలు కబ్జాకు గురై కోర్టు పరిధిలో కేసు నడుస్తుందని ఆమె అన్నారు. చట్టానికి ఎవరు అతిథులు కారని, కోర్టు ఆదేశాల మేరకే ఎండోమెంట్ శాఖ పనిచేస్తుందని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ ఈదులకంటి సత్యనారాయణ ధర్మకర్తలు పూల నాగరాజ్, దిండు ప్రవీణ్ గౌడ్ , తోకటి కిరణ్ కుమార్, సింగంశెట్టి శ్రీనివాస్, విష్ణువర్ధన్ రెడ్డి జనం పల్లి రెడ్డి, నారాయణ దుర్గా రెడ్డి, కుకునూరు గోపాల్ రెడ్డి, , ఓరుగంటి నరేష్, కొండ్ర సంతోష్ కుమార్, బండి గారి శ్రీనివాస్ గౌడ్, ఎనుముల రవీందర్ రెడ్డి, ఎం రాజేశ్వరి అర్చకులు కే అంబా ప్రసాద్, తదితరు పాల్గొన్నారు.

## శ్రీ దాసాంజనేయ స్వామి వార్షికోత్సవాలకు ఘన ఏర్పాట్లు



ఖైరతాబాద్ మేజర్ న్యూస్ : కొత్తపేట్ రోడ్ నెంబర్ 6 నాగేశ్వర నగర్ కాలనీలోని శ్రీ దాసాంజనేయ స్వామి దేవాలయంలో స్వామివారి నవమ వార్షికోత్సవాలను పురస్కరించుకుని ఫిబ్రవరి 5, 6 తేదీలలో రెండు రోజులపాటు వైభవంగా నిర్వహించేందుకు ఆలయ కమిటీ విస్తృత ఏర్పాట్లు చేసింది. ఈ వేడుకలు దేవాలయానికి అనుబంధంగా ఉన్న శ్రీ హనుమాన్ ఏసీ ఫంక్షన్ హాల్లో జరగనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి అనుగ్రహాన్ని పొందాలని ఆలయ నిర్వాహకులు కోరుతున్నారు. ఫిబ్రవరి 5వ తేదీ గురువారం సాయంత్రం 6:30 గంటలకు విశ్వక్సేనారాధన, వాసుదేవ పుణ్యాహవాచనం, రక్షా సూత్రధారణ, ఆచార్య రుత్వికరణ తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించబడనున్నాయి. అనంతరం తీర్థ ప్రసాదాల పంపిణీ జరగనుంది. ఈ కార్యక్రమాలకు భక్తులు పెద్ద ఎత్తున హాజరుకావాలని ఆలయ కమిటీ పిలుపునిచ్చింది. ఫిబ్రవరి 6వ తేదీ ఉదయం 5:30 గంటలకు సుప్రభాత సేవతో ప్రధాన కార్యక్రమాలు ప్రారంభమవుతాయి. ఉదయం 7:30 గంటలకు 51 కలశ స్థాపన, 9 గంటలకు సుదర్శన మరియు మన్యుసూక్త హోమాలు నిర్వహించబడతాయి. అనంతరం శ్రీ దాసాంజనేయ స్వామివారికి 51 కలశాలతో విశేష అభిషేకం, శిఖరాభిషేకం, వేద ఆశీర్వచనాలు మరియు తీర్థప్రసాదాల పంపిణీ జరుగుతాయి. మధ్యాహ్నం 1 గంటకు అన్నప్రసాద వితరణ ఏర్పాటు చేశారు. సాయంత్రం 6 గంటలకు విష్ణు సహస్రనామం, లలిత సహస్రనామ పారాయణంతో పాటు స్వామివారి పల్లకి సేవ నిర్వహించబడుతుంది. సుదర్శన హోమంలో పాల్గొనే భక్తులకు స్వామివారి శేష వస్త్రం, కలశ స్థాపనలో పాల్గొన్న వారికి కొబ్బరికాయ అందజేస్తారు. 51 కలశాల అభిషేకం మహా సుదర్శన సేవ రుసుము రూ.2116 కాగా, స్వామివారి పుష్ప అలంకరణకు రూ.516గా నిర్ణయించినట్లు ఆలయ కమిటీ వెల్లడించింది. కావున భక్తులందరూ అధిక సంఖ్యలో విచ్చేసి కార్యక్రమాన్ని దిగ్విజయం చేయాలని కోరారు

## జగదీశ్వర్ గౌడ్ చేతుల మీదుగా రూ.52,500 సీఎంఆర్ఎఫ్ సహాయనిధి అందజేత



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : శేరిలింగంపల్లి నియోజకవర్గం, హైదర్నగర్ డివిజన్లో నివాసం ఉంటున్న ఖాజా మియా (60) కిడ్నీ సంబంధిత అనారోగ్య సమస్యలతో పూజా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఈ నేపథ్యంలో వైద్య ఖర్చుల భారం పెరగడంతో, ఖాజా మియా కుమారులు హైదర్నగర్కు చెందిన ఎండి. ఫయాజ్ను సంప్రదించారు.

ఎండి. ఫయాజ్ చొరవతో శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి వి. జగదీశ్వర్ గౌడ్ సహకారంతో ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్)కు దరఖాస్తు చేయగా, ప్రభుత్వం రూ.52,500 సహాయాన్ని మంజూరు చేసింది. మంజూరైన సీఎంఆర్ఎఫ్ చెక్కును శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి వి. జగదీశ్వర్ గౌడ్ చేతుల మీదుగా ఖాజా మియాకు అందజేశారు. ఈ సందర్భంగా ఖాజా మియా మాట్లాడుతూ తనకు ఆర్థిక సహాయం అందించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, వి. జగదీశ్వర్ గౌడ్, ఎండి. ఫయాజ్లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సాజిద్ పాషా తదితరులు పాల్గొన్నారు.

## ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కే.సి. వేణుగోపాల్కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన సునీల్ కుమార్ యాదవ్



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి (ఆర్గనైజేషన్)గా, లోక్సభ ఎంపీగా కొనసాగుతున్న కే.సి. వేణుగోపాల్ జన్మదినాన్ని పురస్కరించుకుని కూకట్పల్లి నియోజకవర్గానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకుడు జిట్టా రెడ్డిని సునీల్ కుమార్ యాదవ్ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పార్టీని సంఘటితంగా ముందుకు నడిపిస్తూ దేశ రాజకీయాల్లో కీలక పాత్ర పోషిస్తున్న కే.సి. వేణుగోపాల్ సేవలు ఆదర్శనీయమన్నారు. ఆయనకు ఆయురారోగ్యాలు, దీర్ఘాయుష్షు ప్రసాదించాలని ఆకాంక్షించారు.కాంగ్రెస్ పార్టీ మరింత బలోపేతం దిశగా ఆయన నాయకత్వం కొనసాగాలని, భవిష్యత్తులో మరిన్ని బాధ్యతలు విజయవంతంగా నిర్వర్తించాలని జిత్తా సునీల్ కుమార్ యాదవ్ ఆకాంక్షించారు.

## కౌంటర్ డ్రోన్ రంగంలో భారీ ఒప్పందం

ఖైరతాబాద్ మేజర్ న్యూస్ : కౌంటర్ డ్రోన్ వ్యవస్థల అభివృద్ధిలో కీలక ముందడుగు పడింది. ఇంద్రజాల్ డ్రోన్ డిఫెన్స్కు అవసరమైన ప్రధాన రాడార్ మరియు ఎలక్ట్రానిక్ వార్ఫేర్ ఉపవ్యవస్థలను సరఫరా చేయడానికి సిగ్మా అడ్వాన్స్డ్ సిస్టమ్స్ దీర్ఘకాలిక వ్యూహాత్మక భాగస్వామ్య ఒప్పందం కుదుర్చుకుంది. ఈ ఒప్పందం ద్వారా దేశీయ రక్షణ సాంకేతికతలో కొత్త దిశ ప్రారంభమైంది.ఈ భాగస్వామ్యం మొదటి ఏడాదిలోనే సుమారు రూ.250 కోట్ల ఒప్పందాలకు దారి తీస్తుందని సంస్థలు వెల్లడించాయి. ఇంద్రజాల్ తన కౌంటర్ యూఏఎస్ పరిష్కారాల్లో వినియోగించే మిషన్ క్రిటికల్ వ్యవస్థలు, ఉపవ్యవస్థలను ప్రత్యేకంగా సరఫరా చేసే విధంగా ఈ ఒప్పందం రూపొందించబడింది. దేశీయంగా తయారైన సాంకేతిక పరిజ్ఞానంతో రక్షణ రంగాన్ని బలోపేతం చేయడం ఈ భాగస్వామ్య లక్ష్యంగా పేర్కొన్నారు.

ఈ సందర్భంగా సిగ్మా అడ్వాన్స్డ్ సిస్టమ్స్ సీఈఓ సునీల్ కలిదిండి మాట్లాడుతూ, తాము కేవలం తయారీ సామర్థ్యాన్ని మాత్రమే కాదు, యుద్ధ రంగంలో ప్రభావవంతమైన కౌంటర్ డ్రోన్ వ్యవస్థలను రూపొందించే రాడార్ మరియు ఎలక్ట్రానిక్ వార్ఫేర్ సాంకేతికతను అందిస్తున్నామని తెలిపారు. ఈ రంగంలో సంవత్సరాల అనుభవంతో అభివృద్ధి చేసిన సాంకేతికతలు కీలక పాత్ర పోషిస్తాయని చెప్పారు. ఇంద్రజాల్ సహ వ్యవస్థాపకుడు, సీఈఓ కిరణ్ రాజు మాట్లాడుతూ కౌంటర్ డ్రోన్ వ్యవస్థల బలం సెన్సర్లు మరియు ఎలక్ట్రానిక్ వార్ఫేర్ పొరలపై ఆధారపడి ఉంటుందని పేర్కొన్నారు. రాడార్లు, ఎఫెక్టర్లు, స్పూఫర్లను సంస్థలోనే రూపకల్పన చేసి తయారు చేసే సిగ్మా సామర్థ్యం తమకు గొప్ప ప్రయోజనమని తెలిపారు. ఈ భాగస్వామ్యం దేశీయ రక్షణ రంగానికి మరింత బలం చేకూర్చుతుందని అభిప్రాయపడ్డారు.

## డిజిటల్ పరివర్తనపై మహా సమ్మేళనం

హైదరాబాద్ మేజర్ న్యూస్ : కృత్రిమ మేధ ఆధారిత డిజిటల్ పరివర్తన దిశగా దేశీయ సంస్థలు వేగంగా ముందుకు సాగుతున్న నేపథ్యంలో ప్రముఖ సాంకేతిక సేవల సంస్థ ఎన్టిటి డేటా బిజినెస్ సొల్యూషన్స్ ఫిబ్రవరి 12న హైదరాబాద్లో "ట్రాన్స్ఫర్మేషన్ నౌ 2026 ఇండియా" అనే ప్రధాన కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు ప్రకటించింది. నగరంలోని అన్వయ కన్వెన్షన్స్లో జరగనున్న ఈ మహాసమ్మేళనంలో 1,500 మందికి పైగా పరిశ్రమ నిపుణులు పాల్గొననున్నారు.

ఈ కార్యక్రమంలో పరిశ్రమ నిపుణులు, సంస్థల ప్రధాన కార్యనిర్వాహకులు, వ్యాపార నాయకులు, సాంకేతిక ఆవిష్కర్తలు పాల్గొని సంస్థల డిజిటల్ పరివర్తనలో తదుపరి దశపై చర్చించనున్నారు. దేశంలోని ప్రధాన నిర్ణయాధికారులకు ఇది అత్యంత ప్రాధాన్య వేదికగా నిలవనుందని నిర్వాహకులు తెలిపారు.ఈ ఏడాది కార్యక్రమానికి "డిజిటల్ పరివర్తనకు అతీతంగా డేటా ఆధారిత సంస్థల నిర్మాణం" అనే ప్రధాన అంశాన్ని ఎంచుకున్నారు. కార్యక్రమంలో వ్యక్తిగత సమావేశాలు, ప్రత్యేక చర్చ వేదికలు, వృత్తాకార చర్చలు నిర్వహించనున్నారు. ఆధునిక డేటా వ్యూహాలు, భవిష్యత్ అవసరాలకు అనుగుణమైన పరిష్కారాలపై పాల్గొనేవారికి లోతైన అవగాహన కల్పించనున్నారు. ఈ సందర్భంగా సంస్థ భారత విభాగం మేనేజింగ్ డైరెక్టర్ క్రునాల్ పటేల్ మాట్లాడుతూ సంస్థలు కృత్రిమ మేధ, డేటా ఆధారిత వ్యూహాలను సమర్థంగా అమలు చేయడంపై దృష్టి పెడుతున్నాయని తెలిపారు. సంస్థ ప్రధాన కార్యనిర్వాహకుడు నోర్బర్ట్ రోటర్, ప్రముఖ పారిశ్రామికవేత్త శ్రీకాంత్ బొల్లా సహా పలువురు అంతర్జాతీయ నాయకులు పాల్గొననున్న ఈ కార్యక్రమం దేశీయ వ్యాపార రంగానికి ప్రేరణనిచ్చే వేదికగా నిలవనుందని పేర్కొన్నారు.

సూర్య
గురువారం
5 ఫిబ్రవరి 2026

# ఘనంగా మధురానగర్ ఇండోర్ స్టేడియం వార్షికోత్సవం

## హాజరైన ఎమ్మెల్యే నవీన్ యాదవ్





వెంగళరావునగర్, మేజర్‌న్యూస్: మధురానగర్‌లోని దండు చిన సత్యనారాయణ రాజు ఇండోర్ స్టేడియం 27వ వార్షికోత్సవ వేడుకలు సోమవారం సాయంత్రం ఘనంగా జరిగాయి. కాలనీలోని సాగి రామకృష్ణం రాజు సామాజిక భవనంలో జరిగిన ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే వి.నవీన్ యాదవ్, ప్రత్యేక అతిథిగా జీహెచ్‌ఎంసీ యూసుఫ్‌గూడ సర్కిల్ -19 డిప్యూటీ కమిషనర్ ఎ.సురేష్ బాబు హాజరయ్యారు. ఈ సందర్భంగా డీసీహెచ్‌ఎస్‌ఎన్ రాజు ఇండోర్ స్టేడియం వార్షికోత్సవంతో పాటు, ఇటీవల గణతంత్ర దినోత్సవం సందర్భంగా కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ వారు నిర్వహించిన ఆటల పోటీల్లో గెలుపొందిన విజేతలకు అతిథులు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో మధురానగర్ కాలనీ సంక్షేమ సమితి ఇంచార్జి ప్రెసిడెంట్ సీహెచ్.గంగారెడ్డి, ఇంచార్జి జనరల్ సెక్రటరీ సి.హనుమంతరావు, కోశాధికారి కె.సుగుణ, ఇతర కమిటీ సభ్యులు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు దేవిరెడ్డి నాగార్జునరెడ్డి, కాలనీ వాసులు, తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమంలో భాగంగా అతిథులను అసోసియేషన్ వారు సన్మానించారు.

# బీఆర్ఎస్ పార్టీ ఏజీ కాలనీ కార్యాలయాన్ని ప్రారంభించిన మాగంటి సునీత

## కళ్యాణ్‌నగర్‌లో చిన్న రమేష్ ఆధ్వర్యంలో ఏర్పాటైన కార్యాలయం



వెంగళరావునగర్, మేజర్‌న్యూస్: జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో కొత్తగా ఏర్పాటైన ఏజీ కాలనీ డివిజన్‌లో బీఆర్ఎస్ పార్టీ నూతన కార్యాలయం ప్రారంభమైంది. ఈ మేరకు బీఆర్ఎస్ పార్టీ నాయకురాలు, దివంగత మాజీ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ సతీమణి, కంటెస్టెడ్ ఎమ్మెల్యే అభ్యర్థి మాగంటి సునీత గోపీనాథ్ ఈ కార్యాలయాన్ని ప్రారంభించారు. పార్టీ సీనియర్ నాయకులు, జీటీఎస్ దేవాలయ మాజీ చైర్మన్ చిన్న రమేష్ ఆధ్వర్యంలో ఏజీ కాలనీ డివిజన్ కళ్యాణ్‌నగర్‌లో ఏర్పాటైన ఈ కార్యాలయ ప్రారంభోత్సవానికి పార్టీ నేతలు, మైనార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరయ్యారు. ఈ సందర్భంగా మాగంటి సునీత గోపీనాథ్ మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజా వ్యతిరేక పాలన కొనసాగుతోందని, రాబోయే ఎన్నికల్లో ప్రజలు ఈ ప్రభుత్వానికి తప్పకుండా బుద్ధి చెబుతారన్నారు. బీఆర్ఎస్ కార్యకర్తలు సైనికుల్లా పనిచేసి మళ్లీ గులాబీ పార్టీని గద్దెనెక్కించాలన్నారు. పార్టీ సీనియర్ నాయకులు, జీటీఎస్ దేవాలయ మాజీ చైర్మన్ చిన్న రమేష్ మాట్లాడుతూ డివిజన్‌లో నెలకొన్న సమస్యల పరిష్కారానికి తన శక్తివంచన లేకుండా కృషి చేస్తానని, అందరినీ కలుపుకొని వెళుతూ పార్టీ విజయానికి అహర్నిశలు పాటుపడతానని తెలిపారు.



కార్యక్రమంలో పార్టీ నేతలు మహబూబ్ భాయ్, సమద్ భాయ్, అఫ్జల్ భాయ్, ఓమర్ ఖాన్, అజ్జుభాయ్, గోపాల్, జాకీర్, బబ్లూ, అబూన్ భాయ్, హాఫీజ్ తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి జాతీయ అధ్యక్షులు నితిన్ నబికి స్వాగతం పలికిన బౌద్ధనగర్ బిజెపి సాయి ప్రసాద్ గౌడ్



సీతాఫలమండి, మేజర్ న్యూస్: బిజెపి జాతీయ అధ్యక్షులు గా నియమితులైన నితిన్ నబీ హైదరాబాద్‌కు మొదటిసారిగా విచ్చేసిన సందర్భ ంగా డివిజన్ అధ్యక్షులు సాయిప్రసాద్ గౌడ్ అధ్యక్షతన బౌద్ధనగర్ డివిజన్ నుండి శంషాబాద్ విమానాశ్రయము వద్ద స్వాగతం పలుకుటకు వాహనాలలో ర్యాలీ గా బయలుదేరి వెళ్లారు. ఊరేగింపులో.. బీజేపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రవి ప్రసాద్ గౌడ్, మాజీ కార్పొరేటర్ స్వరూప గౌడ్, నేతి సత్యనారాయణ, కుమార్, చైతన్య, జయంత్, బట్టల సీను, సినిమా రాజు, అశోక్, కృష్ణమాదిగ, అగుల్ల శ్రీను, సరిత, రమ, రూప్ సాయి, తదితర కార్యకర్తలు పాల్గొన్నారు.

# గ్రంథాలయాలకు మార్గదర్శి,స్ఫూర్తిగా నిలుస్తున్న కార్యదర్శి 'పొట్లూరి పద్మజ!



ముషీరాబాద్,మేజర్‌న్యూస్ః గ్రంథాలయాలకు మార్గదర్శిగా ,స్ఫూర్తిగా నిలుస్తున్నారు హైదరాబాద్ నగర గ్రంథాలయ సంస్థ కార్యదర్శి పొట్లూరి పద్మజ. 19.9.2002లో గ్రేడ్1 లైబ్రేరియన్‌గా వరంగల్ జిల్లా గ్రంథాలయ సంస్థలో ఉద్యోగ నియామకం పొందారు. 2008కార్యదర్శిగా పదోన్నతి పొందారు.2018 వరకు బాధ్యతలు నిర్వహించారు. అనంతరం 2018 జూన్ నుండి హైదరాబాద్ నగర గ్రంథాలయ సంస్థ కార్యదర్శిగా బదిలీ అయి బాధ్యతలు చేపట్టారు. ఉద్యోగుల పదోన్నతులు, ఆర్థికపరమైన లావాదేవీలను క్రమబద్ధీకరించారు.ఉద్యోగుల సమస్యలను పరిష్కరించారు. ఉద్యోగుల పెండింగ్ సమస్యలను పరిష్కరించారు. జీపీఎఫ్, పెన్షనరీ బెనిఫిట్స్‌లను పరిష్కరించారు. తెలంగాణ వచ్చాక తొలిచైర్మెన్ ప్రసన్నరామ్మూర్తి, ప్రస్తుత చైర్మెన్ ఉపేందర్‌రెడ్డిల సహకారంతో గ్రంథాలయాల అభివృద్ధికి, మౌలిక వసతుల కల్పనకు, గ్రంథాలయాలకు నూతన భవన నిర్మాణాలకు ప్రభుత్వంతో నిరంతరం చర్చలు జరిపి ఎన్నో ప్రగతిశీల మార్పులకు శ్రీకారం చుట్టారు పొట్లూరి పద్మజ. సికింద్రాబాద్ నగర కేంద్రగ్రంథాలయం నూతన భవన నిర్మాణానికి నాటి మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ సహకారంతో ఎంతో కృషి చేసి లైబ్రరీకి ఆధునిక భవనాన్ని చేకూర్చారు. గ్రంథాలయాల అభివృద్ధికి కార్యదర్శి పద్మజ చేస్తున్న కృషిని పాఠకులే కాక, ఉద్యోగులు సైతం హర్షం వ్యక్తం చేయడం గమనార్హం!!

# శారదానగర్ కాలనీ అధ్యక్షులుగా ప్రదీప్‌రావు

## ఉత్కంఠభరితంగా సాగిన కాలనీ ఎన్నికలలో క్లీన్ స్వీప్ చేసిన ప్రదీప్‌రావు ప్యానల్

## 187 ఓట్ల మెజారిటీతో అధ్యక్షుడుగా గెలిచిన ప్రదీప్‌రావు



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃవనస్థలిపురం ప్రాంతంలో అతి పెద్ద కాలనీ శారదానగర్. 1287 నివాస గృహాలతో 8 పోలింగ్ బూత్ లతో, శ్రీ పంచముఖ ఆంజనేయ స్వామి దేవాలయం, శ్రీ శారదా అమ్మ వారి కరుణతో చాలా ప్రశాంతమైన వాతావరణంలో వాణిజ్య సముదాయాలు కాకుండా కేవలం నివాస ప్రాంతంగా అతి పెద్ద కాలనీ అయిన శారదానగర్ కాలనీ సంక్షేమ సంఘానికి మొదటి సారి 25 సంవత్సరాల తరువాత ఎన్నికలు జరిగాయి. ఉత్కంఠ భరితంగా సాగిన ఈ ఎన్నికలలో ప్రదీప్‌రావు ప్యానల్ స్వీప్ చేసింది. మొత్తం 569 ఓట్లు పోలవ్వగా 372 ఓట్లు ప్రదీప్ రావుకి పోల్ అవడంతో 187 ఓట్ల మెజారిటీతో అధ్యక్షుడుగా ఆయన విజయం సాధించారు. ఫిబ్రవరి 1 వ తేదీన జరిగిన ఈ ఎన్నికలలో అధ్యక్షుడుగా ప్రదీప్‌రావు, ఉపాధ్యక్షులుగా పి. నాగేశ్వర్‌రావు, జి. లక్ష్మీవీరన్న, కార్యదర్శిగా రామక్రిష్ణ, జాయింట్ సెక్రటరీలుగా యం. సతీష్‌కుమార్, టి. పద్మ, కోశాధికారిగా యం. జ్యోతి, కార్యవర్గ సభ్యులుగా యం. జగదీష్ యాదవ్, జి. అన్నపూర్ణ, యం. మధుసూదన్‌రెడ్డి, ఆర్. వైశాలి, యం. మోహన్, జె. యాదవరెడ్డి లు విజయం సాధించారు. కాలనీ వాసులు తమపై నమ్మకంతో తమను అత్యధిక మెజారిటీతో గెలిపించినందుకు కాలనీ అభివృద్ధి, సంక్షేమం కోసం తామంతా కలిసికట్టుగా ముందుకు సాగుతామని ఈ సందర్భంగా అధ్యక్షుడు ప్రదీప్‌రావు తెలిపారు.

# క్యాలెండర్ ఆవిష్కరణ!



ముషీరాబాద్ మేజర్ న్యూస్ : హైదరాబాద్ సిటీ గ్రంథాలయ సంస్థ యూనిట్ క్యాలెండర్ ఆవిష్కరించిన నగర గ్రంథాలయ సంస్థ అధ్యక్షులు శ్రీ కేసిరెడ్డి ఉపేందర్ రెడ్డి గారు మరియు యూనిట్ అధ్యక్షుడు చాగంటి అయోధ్య కార్యదర్శి బి వరప్రసాద్ ట్రెజరర్ టి రామ్మోహన్ వైస్ ప్రెసిడెంట్ వెంకటేష్ యాదవ్, ఎన్ శ్రీనివాస్, మహేష్, జంగారెడ్డి, జానకి రాములు, మహేష్ యాదవ్, రామ్మోహన్ శంకర్ పాల్గొన్నారు

# పాఠశాల విద్యార్థులకు అల్పాహారం వితరణ

## సమాజం హితం ప్రతి ఒక్కరి బాధ్యత

## కృష్ణ గోపాల సేవా సమితి అధ్యక్షుడు కపిల్ కుమార్అగర్వాల్



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃప్రముఖ సామాజిక సేవా సంస్థ కృష్ణ గోపాల సేవా సమితి వారి సౌజన్యంతో మహ్మద్ జహంగీర్ ఆధ్వర్యంలో పాఠశాల విధ్యార్థులకు అల్పాహారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సేవా సమితి అధ్యక్షుడు కపిల్ కుమార్ అగర్వాల్ మాట్లాడుతూ తమ సంస్థ ద్వారా పేదలు, అనాథలు, పాఠశాల విధ్యార్థులకు నిత్యం ఏదో ఒక చోట అల్పాహారం, అన్నదానం కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. కుల మతాలకు అతీతంగా ప్రతి ఒక్కరు సేవా కార్యక్రమాల నిర్వహణకు ముందుకు రావాలని ఆయన కోరారు. కార్యక్రమంలో కార్యదర్శి సచిన్ అగర్వాల్, జాయింట్ సెక్రటరీ మనోజ్‌గుప్తా, కార్యవర్గ సభ్యులు సిద్దార్థ పాల్చం, సంజయ్ ధనావత్, సునీల్, సురేష్, ప్రభు తదితరులు పాల్గొన్నారు.

# బాక్స్ డ్రెన్ నిర్మాణంతో ఇక వరద నీటి సమస్యలకు చెక్ : కార్పొరేటర్ వై. ప్రేమ్ కుమార్




మల్కాజిగిరి, మేజర్ న్యూస్ : కాలనీలో తరుచూ ఏర్పడుతున్న డ్రైనేజీ, వరద నీటి సమస్యలు శాశ్వత పరిష్కారానికి బాక్స్ డ్రైన్ నిర్మాణం చేపడుతున్నానని ఈస్ట్ ఆనంద్ బాగ్ డివిజన్ కార్పొరేటర్ వై. ప్రేమ్ కుమార్ అన్నారు. బుధవారం ఆయన ఈస్ట్ ఆనంద్ బాగ్ డివిజన్ పరిధిలోని సత్తిరెడ్డి నగర్ లో 20 లక్షల రూపాయల అంచనా వ్యయంతో నూతనంగా నిర్మించ తలపెట్టిన బాక్స్ డ్రైనేజీ నిర్మాణ పనులకు భూమిపూజ చేసి ప్రారంభించారు. అనంతరం కాలనీ వాసులనుద్దేశించి కార్పొరేటర్ ప్రేమ్ కుమార్ మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాలుగా ఈ కాలనీ ప్రజలు ముఖ్యంగా వర్షాకాలంలో ఎదుర్కొంటున్న వరద నీరు సమస్య శాశ్వత పరిష్కారానికి చెక్ పెట్టాలనే ఉద్దేశ్యంతో తాను బాక్స్ డ్రైనేజీ పనులకు జీహెచ్ఎంసీకి ప్రతిపాదనలు పంపి, జీహెచ్ ఎంసీ మేయర్, గ్రేటర్ కమిషనర్, ఇతర అధికారుల సహకా రంతో అవసరమైన నిధులు తీసుకుని వచ్చి ఈ అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు చెప్పా రు. ఈ పనులు పూర్తి అయితే కాలనీలో డ్రైనేజీ, వరద నీటి సమస్యలు ఇక శాశ్వతం గా దూరమైనట్లే అన్నారు. డ్రైనేజీ, వరదనీటి సమస్యల పరిష్కారం చేసిన కార్పొరేటర్ ప్రేమ్ కుమార్ కు, ఈ సందర్భంగా కాలనీ వాసులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్ర మంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బాబు, సత్యనారాయణ, సంపత్ రావు, కాలనీవాసులు శ్రీనివాస్ రెడ్డి, సాగర్ రెడ్డి, హేమా,దీపికా,సుమతి, అర్చన తదితరులు పాల్గొన్నారు.

## ఫార్మాస్యూటికల్ పరిశోధనలో డాక్టర్ ఆంజనేయులుకు పీహెచ్‌డీ



హైదరాబాద్, మేజర్ న్యూస్ ప్రతినిధి: ఫార్మాస్యూటికల్ పరిశోధనను విజయవంతంగా పూర్తిచేసిన గీతం స్కూల్ ఆఫ్ ఫార్మసీ, హైదరాబాద్‌కు చెందిన పరిశోధక విద్యార్థి పాటంశెట్టి ఆంజనేయులుకు డాక్టరేట్ (పీహెచ్‌డీ) వరించింది. 'ఎంచుకున్న ఔషధాల (ఇరినోటెకాన్, సునిటినిబ్) మెరుగైన క్యాన్సర్ నిరోధక సామర్థ్యం కోసం అల్ట్రాసౌండ్ ఆధారిత నానోబబుల్ ఔషధ పంపిణీకి మార్గదర్శనం' అనే అంశంపై ఆయన పరిశోధన చేసి సిద్ధాంత వ్యాసాన్ని సమర్పించారు. ఈ పరిశోధనకు ఫార్మసీ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ జి. శివకుమార్ మార్గదర్శనం వహించారని బుధవారం విడుదల చేసిన ప్రకటనలో తెలిపారు. కొలొరెక్టల్ క్యాన్సర్ చికిత్సలో వైద్యపరంగా ఆమోదించబడిన క్యాన్సర్ నిరోధక ఔషధాలు ఇరినోటెకాన్, సునిటినిబ్‌ల చికిత్సా సామర్థ్యాన్ని మరింత మెరుగుపరచడానికి డెక్స్ట్రాన్ ఆధారిత, అల్ట్రాసౌండ్‌కు ప్రతిస్పందించే నానోబబుళ్ల అభివృద్ధిపై డాక్టర్ ఆంజనేయులు పరిశోధన దృష్టి సారించినట్లు వివరించారు. ఈ అధ్యయనం ద్వారా ఔషధ విడుదల సామర్థ్యం, జీవ లభ్యత, క్యాన్సర్ నిరోధక కార్యకలాపాలు గణనీయంగా మెరుగుపడటంతో పాటు దైహిక విషప్రక్రియ తగ్గినట్లు వెల్లడైంది. నానోబబుల్ ఆధారిత ఔషధ పంపిణీ విధానం లక్ష్యిత, ఉద్దీపనలకు ప్రతిస్పందించే క్యాన్సర్ చికిత్సకు ఆశాజనక వేదికగా నిలుస్తుందని, భవిష్యత్తులో క్లినికల్ అనువాదానికి బలమైన అవకాశాలు ఉన్నాయని పరిశోధకులు అభిప్రాయపడ్డారు. డాక్టర్ ఆంజనేయులు సమర్పించిన సిద్ధాంత వ్యాసం పీహెచ్‌డీ పట్టాకు అర్హత సాధించడంపై గీతం విశ్వవిద్యాలయం హైదరాబాద్ అదనపు ఉపకులపతి ప్రొఫెసర్ డీ.ఎస్. రావు, గీతం రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మతో పాటు పలు విభాగాల అధిపతులు, అధ్యాపకులు, సిబ్బంది అభినందనలు తెలిపారు.

# బడ్జెట్ పాఠశాలలను కార్పొరేట్ ఫీజులతో పోల్చొద్దు

### ట్రస్మా రాష్ట్ర అధ్యక్షులు ఎస్.ఎన్. రెడ్డి ప్రభుత్వానికి విజ్ఞప్తి




కూకట్ పల్లి మేజర్ న్యూస్ : బడ్జెట్ పాఠశాలలను కార్పొరేట్ పాఠశాలలతో పోల్చి చూడవద్దని తెలంగాణ రాష్ట్ర గుర్తింపు పొందిన ప్రైవేటు పాఠశాలల యాజమాన్య సంఘం (ట్రస్మా) రాష్ట్ర అధ్యక్షులు ఎస్.ఎన్. రెడ్డి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.ట్రస్మా మేడ్చల్‌మల్కాజ్‌గిరి జిల్లా కార్యవర్గ సమావేశం ఓల్డ్ బోయిన్‌పల్లి లోని గ్రీన్‌వుడ్ పాఠశాలలో నిర్వహించగా, ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎస్.ఎన్. రెడ్డి మాట్లాడారు. ఫీజు రెగ్యులేషన్ కమిటీని ఏర్పాటు చేయడంలో తప్పులేదని, అయితే బడ్జెట్ పాఠశాలల ఫీజులను కార్పొరేట్ పాఠశాలల ఫీజులతో సరిపోల్చి నిర్ణయించడం బాధాకరమన్నారు. సామాన్య, మధ్యతరగతి కుటుంబాల పిల్లలు ఎక్కువగా బడ్జెట్ పాఠశాలలలోనే విద్యాభ్యాసం చేస్తున్నారన్న వాస్తవాన్ని ప్రభుత్వం గుర్తించాలని కోరారు. ఈ పాఠశాలల్లో ఫీజులు అత్యధికంగా ఉండవని, పరిమిత వనరులతోనే విద్య అందిస్తున్నామని స్పష్టం చేశారు.ప్రొఫెషనల్ టాక్స్, ట్రేడ్ టాక్స్ పేరుతో పాఠశాల యాజమాన్యాలను ఇబ్బందులకు గురి చేయవద్దని ప్రభుత్వాన్ని కోరారు. అలాగే సమాచార హక్కు చట్టం, విద్యార్థి సంఘాలు, ఇతర సంఘాల పేరుతో కొందరు పాఠశాలల నిర్వాహకులను వేధిస్తున్నారని, ఇలాంటి పరిస్థితుల నుంచి రక్షణ కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని పేర్కొన్నారు.పాఠశాలల సమస్యలపై ప్రభుత్వం సానుకూలంగా స్పందించకపోతే ఆందోళన కార్యక్రమాలకు కూడా సిద్ధంగా ఉన్నామని హెచ్చరించారు. ఈ సందర్భంగా నూతన సంవత్సర క్యాలెండర్‌ను, అలాగే విద్యా సంస్థలకు సంబంధించిన పూర్తిస్థాయి జీవోలతో రూపొందించిన డైరీని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ట్రస్మా అసోసియేట్ అధ్యక్షులు రామేశ్వర్ రెడ్డి, కోశాధికారి శ్రీకాంత్ రెడ్డి, జిల్లా అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి బిర్రు ఆంజనేయులు, కోశాధికారి గిరిబాబు, బాలానగర్ మండల అధ్యక్షులు రమేష్ రెడ్డి, జిల్లాలోని వివిధ మండలాల అధ్యక్షులు, కార్యదర్శులు, జిల్లా బాధ్యులు పాల్గొన్నారు.

## బచావ్ సంగ్రామ పోస్టర్‌ను ఆవిష్కరించిన మీనాక్షి నటరాజన్



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : కేంద్ర ప్రభుత్వం ఎంజిఎన్ఆర్ఇజిఎ(ఉపాధి హామీ) పథకం పేరు మార్పు, ఉపాధి హామీ కార్మికుల హక్కులపై దాడి చేసే విధంగా రూపొందించిన జి రామ్ జి బిల్లును వ్యతిరేకిస్తూ ఎంజిఎన్ఆర్ఇజిఎ బచావ్ సంగ్రమ కార్యక్రమం చేపడుతున్నట్లు కేకేసి తెలంగాణ కౌశల్ సమీర్ చైర్మన్ తెలిపారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం పేదోని పొట్టకొట్టే విదంగా తీసుకొచ్చిన జి రామ్ జి పథకాన్ని నిరసిస్తూ చేపట్టనున్న సంతకాల సేకరణ కరపత్రం, వాల్ పోస్టర్ ను టీపీసీసీ ఇంచార్జి మీనాక్షి నటరాజన్ ఆవిష్కరించారని బుధవారం ఓ ప్రకటనలో అయన తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి గ్రామంలో పర్యటించి గ్రామ సభలను నిర్వహించి ఉపాధి హామీ కార్మికులను కలిసి ఉపాధి హామీ పథకంపై కేంద్ర ప్రభుత్వం చేస్తున్న కుట్రలను వివరిస్తామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో కేకేసి నేషనల్ వైస్ చైర్మన్ డా.నవాబ్ షేక్ ఇబ్రహీం, నేషనల్ కో-ఆర్డినేటర్లు ఎన్.విజయ్ కుమార్, వేణు స్వామ, కేకేసి తెలంగాణ వైస్ చైర్మన్ దుగ్యాల వేణు, కేకేసి ఆటో రిక్షా డ్రైవర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రుద్రాక్ష మల్లేష్ తదితరులు ఉన్నారు.

# ఎల్బీనగర్ గ్లెనీగల్స్ అవేర్ హాస్పిటల్ లో 5కె వాకథాన్



▶▶ క్యాన్సర్ భయపడాల్సిన వ్యాధి కాదు ▶▶ ముందుగా గుర్తిస్తే సంపూర్ణ జీవితం సాధ్యం - కార్పొరేటర్ ధర్పల్లి ▶▶ క్యాన్సర్ వ్యాధిపై అవగాహన కల్పించడమే క్యాన్సర్ దినోత్సవం లక్ష్యం - డాక్టర్ బిందు రెడ్డి ▶▶ వ్యాధి ముదిరిన తర్వాత డాక్టర్ను సంప్రదిస్తే ఫలితం శూన్యం - డాక్టర్ హేమంత్ పరిగళ ▶▶ నూతన టెక్నాలజీతో క్యాన్సర్ వ్యాధికి మెరుగైన చికిత్స- సీఈఓ భరత్ కాంత్ రెడ్డి




కర్మన్ ఘాట్, మేజర్ న్యూస్ :క్యాన్సర్ ప్రాణాంతకం వ్యాధి కాదని, సకాలంలో గుర్తించి డాక్టర్ సూచనల మేరకు సరైన వైద్యం తీసుకుంటే సంపూర్ణ జీవితం ఆనందంగా కొనసాగించవచ్చని లింగోజిగూడ డివిజన్ కార్పొరేటర్ ధర్పల్లి రాజశేఖర్ రెడ్డి అన్నారు. ఫిబ్రవరి 4న ప్రపంచ క్యాన్సర్ దినోత్సవం సందర్భంగా, ఎల్బీ నగర్ లోని గ్లెన్గల్స్ అవేర్ హాస్పిటల్ (ఫోర్టిస్ నెట్వర్క్ హాస్పిటల్) చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ డాక్టర్ కరుణాకర్ రెడ్డి నేతృత్వంలో 5 కె వాకథాన్ నిర్వహించింది. లింగోజిగూడ కార్పొరేటర్ మరియు కాంగ్రెస్ పార్టీ ఫ్లోర్ లీడర్ దర్పల్లి రాజశేఖర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై వాకథాన్ ప్రారంభించారు.ఈ సందర్భంగా మెడికల్ అంకాలజిస్ట్ డాక్టర్ బిందురెడ్డి మాట్లాడుతూ, ఫిబ్రవరి 4, 2008న ప్యారిస్లో జరిగిన ప్రపంచ క్యాన్సర్ వ్యతిరేక సదస్సులో తొలిసారిగా ప్రపంచ క్యాన్సర్ దినోత్సవాన్ని ప్రకటించడం జరిగిందన్నారు. క్యాన్సర్ గురించి అవగాహన కల్పించడం మరియు క్యాన్సర్ వల్ల కలిగే అనారోగ్యం మరియు మరణాలను తగ్గించడం దీని ప్రాథమిక లక్ష్యం క్యాన్సర్ స్రీనింగ్ పరీక్షలు, లక్షణాలు కనిపించకముందే క్యాన్సర్ను గుర్తించడంలో సహాయపడతాయి. రొమ్ము కాన్సర్ కు మామోగ్రఫీ, గర్భాశయ క్యాన్సర్కు పాప్ స్మియర్, హెచ్ పి వి పరీక్ష, పొగాకు వినియోగదారులకు నోటి క్యాన్సర్ స్క్రీనింగ్ మరియు 45 ఏళ్లు పైబడిన వారికి కొలొరెక్టల్ క్యాన్సర్ స్క్రీనింగ్ చాలా ముఖ్యమైనవి అని తెలిపారు. సర్జికల్ ఆంకాలజిస్ట్ డాక్టర్ హేమంత్ పరిగల మాట్లాడుతూ కొన్ని క్యాన్సర్లను శస్త్రచికిత్స ద్వారా నయం చేయవచ్చు. సకాలంలో చికిత్స కీలకం అని అన్నారు. భారతదేశంలో క్యాన్సర్ కేసులు వేగంగా పెరుగుతున్నాయని, తెలంగాణలో, ప్రతి సంవత్సరం 70,000+ కొత్త క్యాన్సర్ కేసులు నమోదవుతున్నాయని అంచనా, ఇందులో హైదరాబాద్ గణనీయమైన వాటాను కలిగి ఉంది, అని ఆయన గుర్తు చేశారు. రొమ్ము, గర్భాశయ, నోటి, కొలొరెక్టల్ మరియు ఊపిరితిత్తుల క్యాన్సర్లు ఎక్కువగా కనిపిస్తున్నాయి. దురదృష్టవశాత్తు, చాలా మంది రోగులు తరువాతి దశలలో మాత్రమే వైద్యులను సంప్రదిస్తున్నారు. దీని వలన చికిత్స మరింత క్లిష్టంగా మారుతుంది. ప్రారంభంలోనే గుర్తించినప్పుడు, శస్త్రచికిత్స ద్వారా మాత్రమే అనేక క్యాన్సర్లను పూర్తిగా నయం చేయవచ్చు. మినిమల్లీ ఇన్వాసివ్ క్యాన్సర్ సర్జరీలో పురోగతి ఇప్పుడు వేగంగా కోలుకోవడానికి మరియు మెరుగైన జీవన నాణ్యతను అనుమతిస్తుంది. అని కూడా ఆయన తెలిపారు. చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ డాక్టర్ కరుణాకర్ రెడ్డి : గ్లెనీగల్స్ అవేర్ హాస్పిటల్ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ డాక్టర్ కరుణాకర్ రెడ్డి మాట్లాడుతూ, జీవనశైలి మార్పుల ద్వారా దాదాపు 40-50% క్యాన్సర్లను నివారించవచ్చు. పొగాకును నివారించడం, మద్యపానాన్ని పరిమితం చేయడం, ఆరోగ్యకరమైన ఆహారం తీసుకోవడం, క్రమం తప్పకుండా వ్యాయామం చేయడం, టీకాలు వేయడం ( హెచ్ పి వి హెపటైటిస్ బి) మరియు బరువు నియంత్రణ ముఖ్యమైన పాత్ర పోషిస్తాయి అని తెలిపారు.సీఈఓ భరత్ కాంత్ రెడ్డి... చివరిగా, గ్లెనెగల్స్ అవేర్ హాస్పిటల్ క్లస్టర్ సీఈఓ భరత్ కాంత్ రెడ్డి మాట్లాడుతూ, తూర్పు హైదరాబాద్లో మొట్టమొదటిసారిగా 3-డి మమ్మోగ్రామ్ ను అందుబాటులోకి తెచ్చామని ఆయన చెప్పారు. 3-డి మమ్మోగ్రామ్ అనేది బహుళ రొమ్ము ఎక్స్-రేలను కలిపి రొమ్ము యొక్క 3డి చిత్రంగా రూపొందించే ఒక ఇమేజింగ్ పద్ధతి, ఇది అతి చిన్న కణితులను కూడా బయటపెడుతుంది. ఇది వేగవంతమైనది మరియు కచ్చితమైనది. ఈ సందర్భంగా, క్యాన్సర్ స్క్రీనింగ్ ప్యాకేజీలను పురుషుల కోసం రూ.999/- మరియు మహిళల కోసం 3డి మమ్మోగ్రామ్తో కూడిన పరీక్షలు రూ.1999/-లకే అందిస్తున్నామని తెలియజేసారు.ఈ కార్యక్రమంలో వైద్యులు, నర్సులు, సమీప నివాసితులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## బీసీ రచయితల సమాఖ్య ఆవిర్భావం

### - పోస్టర్‌ను ఆవిష్కరించిన జూలూరు



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ :బీసీల ఆర్థిక, రాజకీయ, సామాజిక న్యాయం కోసం బీసీల హక్కుల సాధన కోసం భావజా లవ్యాప్తి చేస్తూ గళమె త్తేందుకు, కల మెత్తేం దుకు ఆవిర్భవించిందే బీసీ రచయితల సమాఖ్య అని తెలంగాణ సాహిత్య అకాడమి మాజీ చైర్మన్, తెలంగాణ రాష్ట్ర తొలి బీసీ కమిషన్ సభ్యులు జూలూరు గౌరీశంకర్ తెలిపారు. బుధవారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో బీసీ రచయితల సమాఖ్య రాష్ట్ర కన్వీనర్ గాజోజు నాగభూషణం, అరసం రాష్ట్ర కార్యదర్శి రాపోలు సుదర్శన్ తదితర కవులు, రచయితలతో కలిసి బీసీ రచయితల సమాఖ్య పోస్టర్‌ను జూలూరు గౌరీశంకర్ ఆవిష్కరించారు. త్వరలో 33 జిల్లాల కమిటీలను వేస్తామని తెలిపారు. ఈ సమాఖ్య బీసీల హక్కుల సాధనకై జరిగే నిరంతర పోరాటాలకు మద్దతును కొనసాగిస్తుందని చెప్పారు.

# నిరుద్యోగుల మహాధర్నా!

● తక్షణమే నోటిఫికేషన్లు వేయాలని డిమాండ్ ● మెరుపు సమ్మెలు చేస్తాం-నిరుద్యోగ నేతల హెచ్చరిక
● తెలంగాణ ఉద్యమాన్ని తలపించేలా నిరుద్యోగుల ఉద్యమం ● గ్రామస్థాయిలో నిరుద్యోగుల ఆందోళనలకు ప్రణాళికలు
మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్‌ను ఓడించాలని పిలుపు



ముషీరాబాద్,మేజర్‌న్యూస్ : సిటీ సెంట్రల్ లైబ్రరీ, దిల్‌షుక్‌నగర్,ఓయూ ,చిక్కడపల్లి సిటీసెంట్రల్ లైబ్రరీ వివిధ కోచింగ్‌సెంటర్ల నుండి సుమారు 2వేలమంది నిరుద్యోగయువకులు మహాధర్నా నిర్వహించారు. ఇందిరాపార్కు వద్ద గల జరిగిన నిరుద్యోగ ధర్నాలో నిరుద్యోగ యువత పాల్గొని తక్షణమే ఉద్యోగనోటిఫికేషన్లు ప్రకటించి మ్యానిఫెస్టోలో హామీ ఇచ్చిన 2లక్షల ఉద్యోగాలను భర్తీ చేయాలని కోరారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఇచ్చిన నోటిఫికేషన్ల ద్వారా జరిగిన పోటీపరీక్షల్లో విజేతలకు ఉద్యోగాలు ఇచ్చి ఆ ఉద్యోగాలు తమవే అనడం కాంగ్రెస్ తప్పిదమని ఆరోపించారు. 60వేల ఉద్యోగాలు ఇచ్చామని కాంగ్రెస్ ప్రభుత్వం, మంత్రులు చెప్పడం పచ్చిఅబద్ధమని అన్నారు. బ్యాక్‌లాగ్ పోస్టులు, గత ప్రభుత్వం ఇచ్చిన నోటిఫికేషన్లకు కొన్ని ఉద్యోగాలను జత చేసి ఇప్పటివరకు 10వేల ఉద్యోగాలు మాత్రమే కాంగ్రెస్ ప్రభుత్వం భర్తీ చేసిందని, తక్షణమే ఉద్యోగనియామకాలపై ప్రభత్వం శ్వేతపత్రం విడుదల చేసి బహిరంగ చర్చకు రావాలని నిరుద్యోగ విద్యార్థులు డిమాండ్ చేసారు. మేనిఫెస్టో ను ఓ నేత చెప్పులతో కొట్టి ఆగ్రహం వ్యక్తం చేసారు. వచ్చే అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల సమయానికి నోటిఫికేషన్లు రాకుంటే ఉమ్మడి పది జిల్లాల నుండి లక్షల సంఖ్యలో వచ్చి అసెంబ్లీ ముట్టడికి ఉద్యమం సిద్ధం చేస్తామని నేతలు హెచ్చరించారు.నిరుద్యోగుల ఉద్యమం నగరానిఏ పరిమితం కాకుండా గ్రామాలు, మండలాలు, జిల్లాస్థాయిలో ఉద్యమానికి ప్రణాళికలు రచిస్తున్నామని నేతలు తెలిపారు. మెరుపు ధర్నాలు చేస్తామన్నారు. బల్మూరి వెంకట్,రియాజ్, కోదండరాంరెడ్డి ,పీఎల్ విశ్వేశ్వరరావు ,ఆకునూరి మురళి తదితర మేధావులు అప్పుడు నిరుద్యోగల వెంట ఉండి పదవులు రాగానే ఇప్పుడు నిరుద్యోగులకు భరోసా గా నిలవడం లేదని విమర్శించారు. ఇంద్రనాయక్ ,కొడంగల్ రవి, రవికుమార్,ప్రసన్నహరికృష్ణ, విఠల్,పృథ్వీ, జాజుల శ్రీనివాస్‌గౌడ్(బీసీనేత), గుజ్జ కృష్ణ(బీసీనేత) అస్మా, సంజీవ్ (కొడంగల్), అశోక్, రాజన్న. ప్రత్యాశారాథోడ్, శంభు,బాలకాశి,దేవేందర్,సోమేశ్,కారింగుల రమేశ్(నల్గొండ),దినేశ్ ,మోహన్,తరుణ్‌నా యక్,శశికుమార్,అఖిల్‌నాయక్(ఢిల్లీ), రవినాయక్



,శంకర్‌నాయక్-తదితరులు ఈ మహాధర్నా ను నిర్వహిం చారు,సంఘీభావం తెలిపారు. ,కాంగ్రెస్ అగ్రనేతలు రాహుల్‌గాంధి, ప్రియా ంకాగాంధి, సీఎం రేవంత్‌రెడ్డి, భటివిక్రమార్క డిప్యూటీ సీఎం, మంత్రులు- వివేక్,డి.శ్రీధర్‌బాబు, టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్ తదితరులపై నిరుద్యోగ యువత మండిపడ్డారు.నిరుద్యోగులకు ఇచ్చిన హామీలను ప్రభుత్వం నెరవేర్చలేదని యువత ఆరోపించారు. మన్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్‌ను ఓడించాలని నిరుద్యోగ యువత పిలుపునిచ్చారు. ఇప్పటి ప్రభుత్వం కంటే బీఆర్ఎస్ ప్రభుత్వమే నయమని బీఆర్ఎస్‌కు కొన్ని మంచి మార్కులు వేసారు విద్యార్థులు.

## సికింద్రాబాద్ పరిధిలో అతిపెద్ద ఆసుపత్రిని తీర్చిదిద్దాలి -పద్మారావు గౌడ్ ఆదేశం



సీతాఫలమండి, మేజర్ న్యూస్: సీతాఫలమండిలో నిర్మిస్తున్న కుట్ట వెల్లోడి ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణం పనులను సికింద్రాబాద్ శాసనసభ్యులు, మాజీ డిప్యూటీ స్పీకర్ తీగుళ్ళ పద్మారావు గౌడ్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రూ.12 కోట్ల ఖర్చుతో వంద పడకల సామర్థ్యంతో నిర్మిస్తున్న సీతాఫలమండి ఆసుపత్రి నిర్మాణం పనులను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. అదే విధంగా భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా రోగులకు మంచి సేవలు అందించేలా ఆసుపత్రిని తీర్చిదిద్దాలని సూచించారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు సామల హేమ, కంది శైలజ, సమన్వయకర్త రాజా సుందర్, అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

## భారతీయ జనతా పార్టీ జాతీయ అధ్యక్షులు నితిన్ నబిన్‌కు ఘన స్వాగతం పలికిన సికింద్రాబాద్ బిజెపి నాయకులు




సీతాఫలమండి, మేజర్ న్యూస్: సికింద్రాబాద్ నియోజకవర్గం వేలాదిమంది కార్యకర్తలు శంషాబాద్ విమానాశ్రయానికి తరలి వెళ్లి జాతీయ అధ్యక్షుల నితిన్ నబిన్ కు ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో మహంకాళి సికింద్రాబాద్ జిల్లా అధ్యక్షులు గుండగోని భరత్ గౌడ్, ప్రధాన కార్యదర్శి మేకల సారంగపాణి, రాచమల్ల కృష్ణమూర్తి, కనకట్ల హరి, నాగేశ్వర్ రెడ్డి, అంబాల రాజేశ్వర రావు, మేకల కీర్తి హర్ష కిరణ్, ఆకారం రమేష్, ఈ.వీ. నరేష్, రమేష్ గౌడ్, నీలి శ్రీనివాస్, మూట గణేష్, సురేష్ ముదిరాజ్, నాగరాణి, మమత తదితరులు పాల్గొన్నారు.

## ప్రాచీన కళా రూపాలకు ఆదరణ కరువు

**తెలుగు విద్యాలయం విసి ఆచార్య నిత్యానంద రావు**



రవీంద్ర భారతి, మేజర్ న్యూస్ 4 : ప్రాచీన కళా రూపాలలో ప్రధాన మైన హరి, బుర్ర కథలుకు నేడు ఆదరణ కరువైందని తెలుగు విశ్వ విద్యాలయం ఉపకులపతి ఆచార్య నిత్యానంద రావు అన్నారు. శృంగేరి శంకర మఠంలో కిన్నెర ఆర్ట్స్ థియేటర్స్ ఆధ్వర్యంలో డాక్టర్ కె వి రమణ జన్మదినోత్సవ వేడుకల సందర్భంగా నిర్వహిస్తున్న హరి కథా సప్తహం లో భాగంగా చిరంజీవాచార్యులు (నిజామాబాద్) భాగవతార్ చే సీతా కల్యాణం హరి కథ ఆకట్టుకుంది. ఈ సందర్భంగా జరిగిన సభా కార్యక్రమంలో ముఖ్య అతిథిగా కేంద్ర ప్రభుత్వ పూర్వ మంత్రి డాక్టర్ సముద్రాల వేణుగోపాలాచారి పాల్గొని మాట్లాడుతూ.. హరి కథ, బుర్ర కథలు కాలం చెల్ల లేదని కళాకారులు ఇంకా ఉన్నారని అన్నారు. ప్రముఖ దేవాలయాలలో ఉత్సవాలు సందర్భాలలో వారి ప్రదర్శనకు అవకాశం కల్పించాలని సూచించారు. కార్యక్రమంలో రిటైర్డ్ ఐఏఎస్ అధికారి కేవీ రమణ చారి, ప్రముఖ రచయిత డాక్టర్ రేవూరి అనంత పద్మ నాభ రావు తదితరులు పాల్గొన్న సభకు కిన్నెర రఘురాం స్వాగతం పలికారు.

## ప్రధాన మంత్రి క్రీడల మహోత్సవానికి మంచి స్పందన

**గుండగోని భరత్ గౌడ్, మేకల సారంగపాణి**



సీతాఫలమండి, మేజర్ న్యూస్: ప్రధానమంత్రి క్రీడల మహోత్సవం కేంద్ర మంత్రి గంగాపురం కిషన్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న క్రీడల మహోత్సవానికి మంచి స్పందన లభిస్తుందని సికింద్రాబాద్ పార్లమెంటు నియోజవర్గం యువత మహిళలు క్రీడాకారులు అన్ని వర్గాల ప్రజలు క్రికెట్ వాలీబాల్ మ్యూటిక్ చైర్స్ కబడ్డీ 200 మీటర్స్ అండ్ 100 మీటర్స్ రన్స్ పోటీలకు మంచి స్పందన ఉందని భారతీయ జనతా పార్టీ మహంకాళి సికింద్రాబాద్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు గుండగోని భరత్ గౌడ్ మేకల సారంగపాణి అన్నారు. కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ప్రత్యేక శ్రద్ధ వహించి యువతలో ఉన్న నైపుణ్యాన్ని వెలుగులోకి తీసుకొచ్చి వారికి అన్ని విధాలుగా అండగా నిలబడుతున్నారని భరత్ గౌడ్ అన్నారు. నేటి యువత క్రీడా భవిష్యత్తు కోసం భారతీయ జనతా పార్టీ వారికి తగిన శిక్షణ ప్రోత్సాహం ఇస్తుందని భరత్ గౌడ్ మేకల సారంగపాణి అన్నారు. ఓయూ గ్రౌండ్‌లో ఈ రోజు గెలిచిన క్రీడాకారులకు, ఓడిపోయిన క్రీడాకారులకు బహుమతులను అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వెంకటేష్ గౌడ్, కృష్ణమూర్తి, నాగేశ్వర్ రెడ్డి, రవి ప్రసాద్ గౌడ్, కనకట్ల హరి, గణేష్ ముదిరాజ్, పోచయ్య, ఆకారం రమేష్, బిక్షపతి, కరుణాకర్, సత్తిరెడ్డి, నేతి సత్యనారాయణ, శ్రీనివాస్ చారి, వినయ్ కుమార్, అంబాల రాజేశ్వర రావు, హనుమంతు ముదిరాజ్, రాజు సాగర్, ఇవి నరేష్, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌లో చేరిన బిఆర్ఎస్ నాయకులు ఆలకుంట గణేష్



సీతాఫలమండి, మేజర్ న్యూస్: మాణికేశ్వరి నగర్ (బిఆర్ఎస్) నాయకులు ఆలకుంట గణేష్ 100 మంది అనుచరులతో కాంగ్రెస్ కంటెస్టెడ్ ఎమ్మెల్యే సికింద్రాబాద్ ఇంచార్జ్ ఆదం సంతోష్ కుమార్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ కండువా కప్పుకొని పార్టీలోకి చేరారు.

## బిజెపి జాతీయ అధ్యక్షుడు నితిన్ నబీన్‌కు ఘన స్వాగతం

**వేలాదిగా తరలివచ్చిన బిజెపి శ్రేణులు**

**రంగారెడ్డి జిల్లా నుండి పెద్ద ఎత్తున హాజరైన బిజెపి నాయకులు**





హైదరాబాద్, మేజర్ న్యూస్: భారతీయ జనతా పార్టీ జాతీయ అధ్యక్షునిగా పదవి బాధ్యతలు చేపట్టిన నితిన్ నబీన్ హైదరాబాద్ రాక సందర్భంగా శంషాబాద్ ఎయిర్ పోర్టులో భారతీయ జనతా పార్టీ శ్రేణులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా భారత్ మాతాకీ జై అంటే నినాదాలు చేశారు. ఓపెన్ టాప్ జీప్ పై బిజెపి జాతీయ అధ్యక్షుడు నితిన్ నబీన్ తో పాటు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు ఎన్ రామచందర్ రావు, ఓబీసీ సెల్ జాతీయ అధ్యక్షుడు డాక్టర్ కే లక్ష్మణ్, పార్లమెంట్ సభ్యులు ఎం. రఘునందన్ రావు, కొండా విశ్వేశ్వర్ రెడ్డి, ఎమ్మెల్సీ ఏవిఎన్ రెడ్డి, అంజిరెడ్డి లు హాజరయ్యారు. రంగారెడ్డి జిల్లా బిజెపి అర్బన్ అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి, ఉపాధ్యక్షురాలు చెన్నమనేని స్రవంతి, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రవికుమార్ యాదవ్, బిజెపి నాయకులు మహిపాల్ రెడ్డి, అనిల్, నూతి శ్రీనివాస్, గీతారెడ్డి, పద్మా రెడ్డి, రామరాజు, రామిరెడ్డి, భరత్, మణిభూషణ్, కార్తీక్, నాగులు గౌడ్ అభిరామ్ మాధవి తదితరులు పాల్గొన్నారు.

# మల్కాజిగిరిలో ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాలు




- పలు కూడళ్లలో పరిశుభ్రతపై ప్రజలకు అవగాహన
- రోడ్లపైన చెత్త విసిరి పారేస్తే జరిమానా విధిస్తాం
- గత 2 రోజుల్లో 20 వేల మందికి జరిమానా విధింపు
- మల్కాజిగిరి డిసీ జకియా సుల్తానా హెచ్చరిక

మల్కాజిగిరి, మేజర్ న్యూస్: ఇక నుంచి ఎవరైనా రోడ్ల పైన చెత్త విసిరి పారేస్తే జరి మానా విధిస్తామని మల్కాజిగిరి సర్కిల్ ఉపకమిషనర్ జకియా సుల్తానా అన్నారు.

జిహెచ్ఎంసి వారి ఆదేశాల మేరకు బుధ వారం మల్కాజిగిరి సర్కిల్ పరిధిలోని లాలాపేట్ ఫ్లైఓవర్ , విష్ణుపురి కాలనీ రైల్వే అండర్ బ్రిడ్జ్, తాళ్లబస్తి రైల్వే అండర్ బ్రిడ్జి పరిసర ప్రాంతాలలో నిర్వహించిన ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాన్ని ఆమె పర్యవేక్షిం చారు. ఈ సందర్భంగా డిప్యూటీ కమిషనర్ జకియా సుల్తానా మాట్లాడుతూ కొందరు తమ ఇళ్లలోని చెత్తను ప్లాస్టిక్ కవర్లలో తెచ్చి లాలాపేట్ ఫ్లైఓవర్ పైన వాహనాలపై అతి వేగంగా వెళుతూ విసిరి వేస్తున్నారని, అలా చేయటం వల్ల పాదచారులకు, ఇతర వాహన దారులపై పడి ప్రమాదాలు జరుగుతున్నా యని, ఈ ప్రాంతం అపరిశుభ్రంగా అసౌకర్యం గా ఉంటుందని తెలిపారు. సీసీ కెమెరాలు ఉన్నందునా అట్టివారిని గుర్తించి భారీ జరిమానా విధిస్తామని ఆమె హెచ్చరించారు, గతంలో జిహెచ్ఎంసి పారిశుద్ధ్య సిబ్బందికి ఫ్లైఓవర్ పై అనేకసార్లు ప్రమాదాలు కూడా జరిగాయని, ప్రజలు దయచేసి ఫ్లైఓవర్ పైన చెత్తలు విసిరివేయడం మానుకోవాలని ఆమె కోరారు. ప్రతి ఇంటికి జిహెచ్ఎంసి వారు ఏర్పాటు చేసిన స్వచ్ఛ ఆటో టిప్పర్ వస్తుందని, తమ ఇంటిలోని చెత్తను పారిశుద్ధ్య కార్మికులకు అందించి, వారికి ప్రతి నెల 100 రూపాయలు ఇచ్చినట్లయితే మన నగరాన్ని చెత్త రహిత నగరంగా తీర్చిదిద్దు కోవచ్చున్నారు. తద్వారా అంటువ్యాధులు ప్రబలకుండా ఉంటుందని, పరిశుభ్రమైన అందమైన నగరంగా కూడా ఉంటుందన్నా రు. బహిరంగ చెత్త వేసే ప్రాంతాలను గుర్తించి ఆ ప్రాంతంలో కాలనీవాసులకు మైకుల ద్వారా అవగాహన కల్పించటం, సీసీ కెమెరా లతో నిఘా ఏర్పాటు చేయటం తదితర కార్యక్రమాలు చేపడుతున్నామని ఆమె తెలిపారు. రోడ్ల పైన చెత్త, భవన నిర్మాణ వ్యర్థాల వేసిన వారికి భారీ జరిమానాలు విధి స్తున్నామని, గత 2 రోజుల పాటు సుమారు 20వేల వరకు జరిమానాలను విధించామని ఆమె చెప్పారు. ఈ కార్యక్రమంలో మల్కాజిగిరి (ఘన వ్యర్థ) కార్యనిర్వాహక ఇంజనీర్ మహేశ్వర్, అసిస్టెంట్ ఇంజనీర్ మౌనిక(ఘన వ్యర్థ), శానిటరీ సూపర్ వైజ ర్ శ్రీనివాస్, జవాన్ యాదగిరి, ఎస్ఎఫ్ఏ లు బుడంపల్లి శ్రీనివాస్ గౌడ్, గిరి,వసంత, అలీ నవాజ్, చిట్టిబాబు, ప్రభాకర్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.







# టీటీపీఏ ఆధ్వర్యంలో దుబాయ్ టూర్




హిమాయత్‌నగర్, మేజర్ న్యూస్ : తెలంగాణా టాక్స్ ప్రాక్టీషనర్స్ అసోసియేషన్(టీటీపీఏ) నూతన కార్యవర్గం ఆధ్వర్యంలో నిర్వహించిన దుబాయ్ టూర్ విజయవంతంగా ముగిసి బుధవారం హైదరాబాద్ చేరుకున్నట్లు టీటీపీఏ రాష్ట్ర అధ్యక్షులు హరినాథ్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఆయన మాట్లాడుతూ జ్ఞానం పెంపొందించుకునేందుకు ఇలాంటి టూర్ లు ఎంతగానో ఉపయోగ పడతాయని అన్నారు. ఈ టూర్ లో ఎన్నో కొత్త విషయాలు నేర్చుకున్నట్లు తెలిపారు. ప్రతీ యేటా లాగే నిత్యం పని వత్తిడి నుంచి బయట పడేందుకు 5 రోజుల ఈ టూర్ లో 45 మంది కుటుంబ సభ్యులతో వెళ్లినట్లు తెలిపారు. గతంలో శ్రీలంక, బుటాన్, బాలి తదితర దేశాల్లో టూర్లు నిర్వహించినట్లు తెలిపారు. స్టడీ టూర్లే కాకుండా ఆహ్లాదాన్ని పంచే విహార యాత్రలు ఎంతో ముఖ్యం అన్నారు. ఈ కార్యక్రమంలో టీటీపీఏ ఉపాధ్యక్షులు హుస్సేన్ వలీ, కార్యదర్శి బి.రమేష్, కోశాధికారి రామారావు, సంయుక్త కార్యదర్శిలు బాగుల శ్రీనివాస్, జి.రమేష్, కార్యవర్గ సభ్యులు ఎజాజ్, కల్చరల్ కమిటీ చైర్మన్ పి.దుర్గా ప్రసాద్, సీనియర్ సభ్యులు టీ.వీ.సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

## హైదరాబాద్‌లో జిఐ అవుట్‌సోర్సింగ్ కొత్త జీసీసీ ప్రారంభం

ఖైరతాబాద్ మేజర్ న్యూస్ : అకౌంట్స్ అవుట్‌సోర్సింగ్ మరియు నాలెడ్జ్ ప్రాసెస్ మేనేజ్‌మెంట్‌లో గ్లోబల్ నిపుణ సంస్థ జిఐ అవుట్‌సోర్సింగ్ హైదరాబాద్‌లోని ఇంటర్నేషనల్ టెక్ పార్క్‌లో తన అత్యాధునిక గ్లోబల్ కేపబిలిటీ సెంటర్ (జీసీసీ)ను ప్రారంభించింది. ఈ కార్యక్రమం బ్రిటిష్ డిప్యూటీ హై కమిషన్, డిపార్ట్‌మెంట్ ఫర్ బిజినెస్ అండ్ ట్రేడ్ (దక్షిణ భారతదేశం) ఇన్‌వర్డ్ ఇన్వెస్ట్‌మెంట్ హెడ్ సిద్ధార్థ్ విశ్వనాథన్ సమక్షంలో జరిగింది.

ప్రారంభ దశలో 50 మందితో కార్యకలాపాలు ప్రారంభమవుతున్న ఈ కేంద్రం, రాబోయే 12 నెలల్లో 100 మందికి విస్తరించనుంది. 2028 నాటికి మరిన్ని 100 మందిని నియమించుకోవడం ద్వారా మొత్తం 200 మంది ఉద్యోగులతో కేంద్రాన్ని అభివృద్ధి చేయాలని సంస్థ లక్ష్యంగా పెట్టుకుంది. ముంబై, ఢిల్లీ, అహ్మదాబాద్‌లలో ఇప్పటికే ఉన్న కార్యకలాపాలకు తోడుగా ఈ కేంద్రం సంస్థ భారత కార్యకలాపాల విస్తరణకు దోహదం చేయనుంది. వ్యూహాత్మక డెలివరీ హబ్‌గా రూపుదిద్దుకున్న ఈ కేంద్రం, హైదరాబాద్ నగరంలోని ఫైనాన్స్ మరియు అకౌంటింగ్ రంగ నిపుణుల ప్రతిభను వినియోగించుకొని ప్రపంచవ్యాప్తంగా ఉన్న జిఐ అవుట్‌సోర్సింగ్ క్లయింట్లకు సేవలు అందించనుంది. ఈ హైదరాబాద్ జీసీసీని కోవాసాంట్ కంపెనీ అయిన ఎనేబ్లర్‌తో భాగస్వామ్యంలో ఏర్పాటు చేశారు.



ఈ సందర్భంగా కోవాసాంట్ మరియు ఎనేబ్లర్ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ సి.వి. సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ, ఎంటర్‌ప్రైజ్ నాయకులు నాణ్యతను కాపాడుతూ వేగంగా మార్కెట్‌లోకి రావాలనే లక్ష్యంతో ఉన్నారని తెలిపారు. ఈ నేపథ్యంలో జిఐ అవుట్‌సోర్సింగ్‌తో భాగస్వామ్యమై వారి ఏఐ ఆధారిత జీసీసీ ఏర్పాటుకు సహకరించామని, దీని ద్వారా గ్లోబల్ క్లయింట్లకు ప్రపంచ స్థాయి ఆర్థిక పరిష్కారాలు అందించగలుగుతున్నారని పేర్కొన్నారు.

## అవార్డులు పొందిన సహచర సిబ్బందికి సత్కారం



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : విధి నిర్వహణలో ఉత్తమ కృషికి గాను గణతంత్ర దినోత్సవం రోజున జిల్లా కలెక్టర్, వైద్య కమిషనర్ చేతుల మీదుగా అవార్డులు పొందిన సహచర సిబ్బందిని జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి, కింగ్ కోఠి సూపరిండెంట్ డాక్టర్ సంతోష్ బాబు ఘనంగా సత్కరించారు. బుధవారం జిల్లా ఆసుపత్రిలో ఆర్ ఎం ఓ డాక్టర్ సాధన, గైనకాలజిస్ట్ డాక్టర్ జ్యోతిర్మై, సీనియర్ ల్యాబ్ అసిస్టెంట్ ఎం వి నరసింహ రెడ్డి, ఫిజియోథెరపీ డాక్టర్ వంశీ చైతన్య, సీనియర్ అసిస్టెంట్ జగన్, ఎంఎన్ఓ సునీల్ కుమార్ లను శాలువా, బొకేలతో సన్మానించారు. ఈ సందర్భంగా వారి సేవలను గుర్తు చేసుకున్నారు. ఈ కార్య క్రమంలో ఆసుపత్రి వైద్యులు, నర్సింగ్ సిబ్బంది, ఇతర ఉద్యోగులు పాల్గొన్నారు.

## కూకట్‌పల్లి డివిజన్‌లో తీవ్ర విద్యుత్ సమస్యలు

### విద్యుత్ డీఈకి బీజేపీ నాయకుల వినతి పత్రం



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : కూకట్‌పల్లి డివిజన్ పరిధిలో నెలకొన్న తీవ్రమైన విద్యుత్ సమస్యలపై విద్యుత్ శాఖ అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. ఓల్డ్ డివిజన్ కూకట్‌పల్లి121, న్యూ డివిజన్248 వెంకటేశ్వర నగర్ పరిధిలోని సమస్యలపై ఈరోజు విద్యుత్ డీఈని కలిసి వినతి పత్రం సమర్పించారు.

హనుమాన్ నగర్, దినబంధు కాలనీ, ప్రగతి నగర్, పాపిరెడ్డి నగర్, అస్బెస్టస్ కాలనీతో పాటు డివిజన్‌లోని అనేక బస్తీల్లో గత కొంతకాలంగా తీవ్ర విద్యుత్ అంతరాయాలు కొనసాగుతున్నాయని వినతిపత్రంలో పేర్కొన్నారు. ముఖ్యంగా ఉదయం 6 గంటల నుంచి 10 గంటల వరకు విద్యుత్ సరఫరా సరిగా లేకపోవడం, అలాగే మధ్యాహ్నం, సాయంత్రం సమయాల్లో ఎప్పుడు విద్యుత్ నిలిచిపోతుందో తెలియని పరిస్థితి ఏర్పడిందని తెలిపారు. ఈ పరిస్థితుల వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ముఖ్యంగా ఉదయం చిన్నారులు పాఠశాలలకు వెళ్లే సమయంలో, ఉద్యోగులు కార్యాలయాలకు బయలుదేరే వేళ విద్యుత్ లేకపోవడం వల్ల రోజువారీ జీవనంపై తీవ్ర ప్రభావం పడుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సమస్యలపై భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో విద్యుత్ అధికారులకు వినతి పత్రం అందజేశారు. డివిజన్ బీజేపీ అధ్యక్షులు బాలు యాదవ్‌తో పాటు బండ కుమార్, ప్రశాంత్, శ్రీకాంత్ యాదవ్ డివిజన్‌కు చెందిన పలువురు బీజేపీ నాయకులు కలిసి ఈ లేఖను సమర్పించారు.ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని విద్యుత్ సరఫరా సమస్యలను తక్షణమే పరిష్కరించాలని విద్యుత్ శాఖను వారు కోరారు.

## వెస్టన్ హిల్స్ అడ్డగుట్ట కాలనీలో నీరుడ్రైనేజ్ సమస్యలపై హెచ్ఎండబ్ల్యూఎస్‌బీకి వినతి



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : హైదర్ నగర్ డివిజన్ పరిధిలోని వెస్టన్ హిల్స్ అడ్డగుట్ట కాలనీలో నెలకొన్న నీటి సరఫరా, డ్రైనేజ్ సమస్యలపై కాలనీ సంక్షేమ సంఘం హెచ్ఎండబ్ల్యూఎస్‌బీ అధికారుల దృష్టికి తీసుకెళ్లింది.

ఈ మేరకు వెస్టన్ హిల్స్ అడ్డగుట్ట సొసైటీ అధ్యక్షుడు వల్లభనేని సుబ్బారావు, కూకట్‌పల్లి డివిజన్ హెచ్ఎండబ్ల్యూఎస్‌బీ జనరల్ మేనేజర్ ఎస్. హరి శంకర్‌కు అధికారికంగా వినతి పత్రం సమర్పించారు. కాలనీలో నీటి కనెక్షన్ల సంఖ్య గణనీయంగా పెరగడంతో ప్రస్తుతం ఉన్న పైపులైన్ పరిమాణాలు సరిపోవడం లేదని, ఫలితంగా తగిన నీటి ఒత్తిడి లేక ఇబ్బందులు ఎదురవుతున్నట్లు వినతిపత్రంలో పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో ప్రస్తుత నీటి పైపులైన్ పరిమాణాలను పెంచడంతో పాటు అవసరమైన ప్రాంతాల్లో కొత్త పైపులైన్లు వేయాలని కోరారు. తద్వారా కాలనీవాసులకు సమృద్ధిగా, సమానంగా నీటి సరఫరా అందించవచ్చని వివరించారు. అలాగే, కాలనీలో దెబ్బతిన్న డ్రైనేజ్ మాన్‌హోల్స్, పైపులైన్లను వెంటనే మరమ్మతులు చేయాలని, అవసరమైన చోట్ల కొత్త డ్రైనేజ్ లైన్లు ఏర్పాటు చేసి మురుగు నీటి ప్రవాహం సజావుగా ఉండేలా చర్యలు తీసుకోవాలని హెచ్ఎండబ్ల్యూఎస్‌బీ అధికారులను అభ్యర్థించారు. ఈ సందర్భంగా వినియోగదారుల సంక్షేమం, కాలనీల అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తున్న హెచ్ఎండబ్ల్యూఎస్‌బీ అధికారులకు సొసైటీ తరపున కృతజ్ఞతలు తెలియజేశారు.

### సిటీ పొల్యూషన్ డైరీస్ పట్టణ మహిళల జుట్టు సంరక్షణకు నిపుణుల సూచనలు



హైదరాబాద్ మేజర్ న్యూస్ : పట్టణాల్లో నివసించే మహిళలకు కాలుష్యం జుట్టు ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపుతోంది. వాహనాల పొగ, దుమ్ము, పొగమంచు వంటి కాలుష్య కారకాలు స్కాల్ప్‌పై పేరుకుపోయి వెంట్రుకల కుదుళ్లను మూసివేసి జుట్టును బలహీనంగా, మెరుపు లేనట్లుగా మారుస్తాయి. డైసన్ బ్యూటీ రీసెర్చ్ హెడ్ షాన్ లిమ్, చర్మవ్యాధి నిపుణురాలు డా. గీతికా మిట్టల్ గుప్తా ప్రకారం, ఆరోగ్యకరమైన జుట్టుకు స్కాల్ప్ ఆరోగ్యం ఎంతో కీలకం. కాలుష్యం వల్ల స్కాల్ప్‌లో మంట, దురద, చుండ్రు వంటి సమస్యలు ఏర్పడి జుట్టు రాలడం కూడా పెరుగుతుంది. ఈ ప్రభావాన్ని తగ్గించాలంటే కాలుష్యం ఎక్కువగా ఉన్న రోజుల్లో తేలికపాటి షాంపూతో తలస్నానం చేయడం, కండిషనర్ లేదా సీరమ్‌తో తేమను కాపాడుకోవడం అవసరం. అలాగే అధిక వేడి స్టైలింగ్‌ను తగ్గించి, స్కాల్ప్‌ను రక్షించే ఆధునిక పరికరాలను ఉపయోగించాలి. స్కాల్ప్‌ను చర్మ సంరక్షణలా చూసుకుంటూ యాంటీ ఆక్సిడెంట్స్ ఉన్న హెయిర్‌కేర్ ఉత్పత్తులను వాడటం వల్ల కాలుష్య ప్రభావాన్ని తగ్గించవచ్చు. సరైన సంరక్షణతో పట్టణ మహిళలు కాలుష్యం మధ్య తమ జుట్టును ఆరోగ్యంగా, మెరుస్తూ ఉంచుకోవచ్చు.

# అభివృద్ధి పనులపై జోనల్ కమిషనర్‌తో ఎమ్మెల్యే సమావేశం



శేరిలింగంపల్లి,మేజర్ న్యూస్ : శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలో నెలకొన్న సమస్యలు, అభివృద్ధి పనులపై శేరిలింగంపల్లి జోన్ జోనల్ కమిషన్ హేమంత్ బోర్ఖడే తో జోన్ కార్యాలయంలో ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ బుధవారం కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ తో కలిసి సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ నియోజకవర్గంలో ఉన్న పెండింగ్ పనులు త్వరగా పూర్తి చేయాలని, రోడ్ల మరమ్మత్తులు, చెరువుల సుందరీకరణ, చెరువుల సుందరీకరణ, చెరువుల్లో పేరుకుపోయిన గుర్రపు డెక్క తొలగింపు, పార్కుల అభివృద్ధి వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. అభివృద్ధి విషయంలో ఎక్కడా రాజీ పడకుండా అధికారులతో సమన్వయం చేసుకుంటూ తక్షణ చర్యలు చేపట్టాలని ఎమ్మెల్యే గాంధీ స్పష్టం కోరారు.దీనిపై జోనల్ కమిషనర్ హేమంత్ బోర్ఖడే సానుకూలంగా స్పందిస్తూ, అభివృద్ధి పనులు వేగవంతం చేయడానికి అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

# క్యాన్సర్ మరణశాసనం కాదు : సినీ నటుడు చిరంజీవి

- కిమ్స్ హాస్పిటల్స్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ క్యాన్సర్ దినోత్సవం
- వయసుతో సంబంధం లేకుండా క్యాన్సర్ వ్యాధులు
- ముందస్తు గుర్తింపుతోనే సంపూర్ణ చికిత్స సాధ్యం





హైదరాబాద్, మేజర్ న్యూస్ ప్రతినిధి: క్యాన్సర్ అనేది దేవుడు ఇచ్చిన శాపం కాదని, మన జీవన విధానంలో మార్పుల వల్ల వచ్చే వ్యాధి మాత్రమేనని సినీ నటుడు చిరంజీవి స్పష్టం చేశారు. బుధవారం కిమ్స్ హాస్పిటల్స్, సికింద్రాబాద్ ఆధ్వర్యంలో నిర్వహించిన అంతర్జాతీయ క్యాన్సర్ దినోత్సవ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా సినీ నటుడు చిరంజీవి మాట్లాడుతూ, క్యాన్సర్ అనగానే జీవితం ముగిసినట్టేనని చాలా మంది భావిస్తున్నారని, కానీ ఇక్కడ క్యాన్సర్‌ను జయించి సాధారణ జీవితం గడుపుతున్న వారిని చూస్తుంటే వైద్యులు ఎంత కృషి చేస్తున్నారో అర్థమవుతోందన్నారు. ముందస్తుగా గుర్తిస్తే క్యాన్సర్‌ను కూడా జయించి సాధారణ జీవితాన్ని ఆస్వాదించవచ్చని చెప్పారు. చిన్న పిల్లలు కూడా క్యాన్సర్ బారిన పడటం బాధాకరమని పేర్కొంటూ, లక్షణాలు కనిపించిన వెంటనే వైద్యులను సంప్రదించాలని ప్రజలకు సూచించారు.అనంతరం సీనియర్ కన్సల్టెంట్ సర్జికల్ ఆంకాలజిస్ట్, రోబోటిక్ సర్జన్ డా. ముధు దేవరశెట్టి మాట్లాడుతూ, గతంలో 40--50 ఏళ్ల వయసు వారికి మాత్రమే క్యాన్సర్ వచ్చేదని, ప్రస్తుతం వయసుతో సంబంధం లేకుండా 5, 10 ఏళ్ల పిల్లలు కూడా ఈ వ్యాధి బారిన పడుతున్నారని తెలిపారు. జన్యుపరమైన లోపాలు, వంశపారంపర్యం, రేడియేషన్, రసాయనాలు, ఎరువుల వాడకం, మద్యం, ధూమపానం, అధిక ఒత్తిడి వంటి అనేక కారణాలు ఇందుకు దోహదపడుతున్నాయని చెప్పారు. ప్రజల్లో అవగాహన లోపం కారణంగా క్యాన్సర్ చివరి దశలో గుర్తింపబడుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో కిమ్స్ హాస్పిటల్స్‌లో 'క్యాన్సర్ ఫైట్ సపోర్ట్ గ్రూప్'ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. చికిత్స అనంతరం సాధారణ జీవితం గడుపుతున్న వారు సమాజానికి ధైర్యం చెప్పాలనే లక్ష్యంతో ఈ గ్రూప్ పనిచేస్తుందన్నారు.క్యాన్సర్ చికిత్సలో అత్యాధునిక వైద్య విధానాలు అందుబాటులోకి వచ్చాయని, సరైన సమయంలో చికిత్స పొందితే దీర్ఘకాలం ఆరోగ్యంగా జీవించే అవకాశం ఉందని వైద్యులు స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో మెడికల్ డైరెక్టర్ డా. సంబిత్ సాహు, మెడికల్ ఆంకాలజిస్ట్ డా. నరేందర్ కుమార్ తోటతో పాటు క్యాన్సర్‌ను జయించిన వారు, చికిత్స పొందుతున్న రోగులు పాల్గొని తమ అనుభవాలను పంచుకున్నారు

# నాయి బ్రాహ్మణులకు అండగా ఉంటా

### కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్



కొండాపూర్,మేజర్ న్యూస్ : శేరిలింగంపల్లి మండల నాయి బ్రాహ్మణ సమస్యల కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ బుధవారం వార్డు కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గోపీనగర్‌లో తన స్వంత ఖర్చులతో నిర్మించిన స్థలాన్ని నాయి బ్రాహ్మణ సంఘానికి కేటాయించారు.ఈ స్థలాన్ని కేటాయించినందుకు నాయి బ్రాహ్మణులు కార్పొరేటర్ ని శాలువాతో ఘనంగా సత్కరించారు. అనంతరం కార్పొరేటర్ రాగం మాట్లాడుతూ నాయీ బ్రాహ్మణులకు అండగా ఉంటానని అదేవిధంగా ఎమ్మెల్యే గాంధీ సహకారం తో డివిజన్ లో నెలకొన్న సమస్యలను పరిష్కరిస్తున్నానని అన్నారు.ఈ కార్యక్రమంలో డివిజన్ గౌరవ అధ్యక్షులు వీరేశం గౌడ్, నాయి బ్రాహ్మణ సంఘం అధ్యక్షులు సాయన్న, ప్రధాన కార్యదర్శి ముత్యాల రవీందర్, ఉపాధ్యక్షులు పరుశురాం, కోశాధికారి శేఖర్, గౌరవ అధ్యక్షులు భాస్కర్, మైలారం సురేష్, వర్కింగ్ ప్రెసిడెంట్ సత్యం, ప్రచార కార్యదర్శి బాల్ రాజ్, ఆర్గనైజింగ్ సెక్రటరీ జగదీష్, కార్యవర్గ సభ్యులు రాజు, వెంకటేష్, రమేష్, ఈశ్వర్, రాజు, మచ్చేందర్, శ్రీనివాస్, మాణిక్యం, అనిల్, మహేందర్, దేవేందర్, విజయ్, ఆవిర్ రామ్, వెంకటేష్, రాజు కమిటీ సభ్యులు సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# ప్రజల సంక్షేమమే మా లక్ష్యం

### కళ్యాణలక్ష్మీ , షాదీముభారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో నవీన్ యాదవ్



రహ్మత్‌నగర్ , మేజర్ న్యూస్.. పాలన పగ్గాలు చేపట్టిననాటి నుండి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సారధ్యంలోని తెలంగాణ ప్రభుత్వం రాష్ట్ర అభివృద్ధి సమపాలలో ప్రజల సంక్షేమమే లక్ష్యంగా చేసుకొని ముందుకు సాగుతుందని జూబ్లీహిల్స్ శాసనసభ్యులు వల్లాల నవీన్ యాదవ్ స్పష్టం చేశారు. కళ్యాణలక్ష్మీ, షాదీముభారక్ పథకంలో భాగంగా రహ్మత్‌నగర్ డివిజన్‌కు చెందిన 138 మందికి ప్రభుత్వం మంజూరు చేసిన చెక్కులను నవీన్ యాదవ్ చేతుల మీదుగా బుదవారం లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేద కుటుంబాల ఆడబిడ్డలకు, వారి తల్లితండ్రులకు భరోసా కల్పిస్తున్న కళ్యాణలక్ష్మీ, షాదీముభారక్ పథకాల అమలుకు ఎలాంటి లోటు లేకుండా కాంగ్రెస్ ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. జూబ్లీహిల్స్ నియోసకవర్గంలో నివసిస్తున్న ప్రతీ పేద కుటుంబానికి సంక్షమ పథకాల లబ్ధి చేకూరేవిధంగా కృషి చేస్తున్నామని నవీన్ యాదవ్ ఉద్ఘాటించారు. హెచ్ఎఫ్‌నగర్‌లోని మల్టీలెవల్ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఎంఆర్ఓ ప్రేంకుమార్, స్థానిక కార్పొరేటర్ సీఎన్.రెడ్డి, కంటెస్టెడ్ కార్పొరేటర్ అభ్యర్థి, కాంగ్రెస్ పార్టీ నగర ప్రధాన కార్యదర్శి బండపల్లి భవాని శంకర్, స్థానిక కాంగ్రెస్ పార్టీ నేతలు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మానవత్వానికి నిలువెత్తు నిదర్శనం

### కూకట్‌పల్లి పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ కె.వి. సుబ్బారావు



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : కూకట్‌పల్లిలో జీఎంఆర్ సంస్థలో హౌస్‌కీపింగ్ సిబ్బందిగా పనిచేస్తున్న బి. వీరయ్య అనారోగ్య కారణాలతో మృతి చెందడం స్థానికంగా విషాదాన్ని నింపింది. కుటుంబానికి ప్రధాన ఆధారంగా ఉన్న వీరయ్య అకస్మాత్తుగా కన్నుమూయడంతో ఆయన కుటుంబ సభ్యులు తీవ్ర దుఃఖంలో మునిగిపోయారు. ఈ విషయం తెలుసుకున్న కూకట్‌పల్లి పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ కె.వి. సుబ్బారావు మానవీయ దృక్పథంతో స్పందించారు. మృతుడి అంతిమ సంస్కారాల నిమిత్తం తన వ్యక్తిగతంగా రూ.10,000 ఆర్థిక సహాయాన్ని వీరయ్య కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా కుటుంబానికి సానుభూతి తెలియజేస్తూ, సాధ్యమైనంత సహకారం అందిస్తామని భరోసా ఇచ్చారు. ఇన్‌స్పెక్టర్ సుబ్బారావు చూపిన మానవత్వం పోలీస్ వ్యవస్థపై ప్రజల విశ్వాసాన్ని మరింత బలోపేతం చేసిందని స్థానికులు ప్రశంసలు వ్యక్తం చేస్తున్నారు.

సూర్య
విలేకరులు కావలెను
కావలసిన సెంటర్లు
ఉప్పల్, నాచారం, మల్లాపూర్, కాప్రా
ఆసక్తి గల అభ్యర్థులు
సిటీ ఇన్‌ఛార్జ్ : నాగభూషణం, హెచ్ఆర్
9494662279
నంబర్‌ను సంప్రదించగలరు.
సూర్య కార్యాలయం
Surya Soudha, Plot No.185, Siddi Vinayaka Nagar,
Opp: Hi-Tech City, Near YSR Statue, 100 Ft. Road,
Madhapur, Hyderabad - 500 072

# మండల్ కమిషన్ సిఫార్సులు అమలు చేయకపోవడం వల్లే బీసీలకు అన్యాయం

## మండల్ కమిషన్ సిఫార్సులు అమలు చేసి ఉంటే ఓబీసీల జీవితాలలో వెలుగులు నిండేవి : బిజెపి నేత కర్ణ శ్రీధర్



హైదరాబాద్, మేజర్ న్యూస్: మండల్ కమిషన్ సి పర్సులో అమలు చేసి ఉంటే ఓబీసీల జీవితాల్లో వెలుగులు నిండే వాని బిజెపి నాయకులు కర్ణ శ్రీధర్ అన్నారు. దేశానికి స్వాతంత్ర్యము వచ్చిన తర్వాత దేశంలో సామాజిక న్యాయ సాధాన కోసం ఏర్పాటు అయినా కమిషన లలో ముక్యమయినాటిలో మండల్ కమిషన్ ఒకటి 1979 లో ఈ కమిషన్ ఏర్పాటు అయిందన్నారు. ఈ కమిషన్ దేశ వ్యాపంగా పర్యటించి పేదరికం ఆధారంగా కాకుండా విద్యా సామాజిక వెనుకబాటు తనం ఆధారంగా చేసుకొని ప్రభుత్వానికి 15 సిఫార్సులతో కూడిన ఒక నివేదికను ప్రభుత్వానికి 1980 అందించినది 1990 విశ్వనాథ్ ప్రతాప్ సింగ్ ప్రభుత్వం మండల్ కమిషన్ సిఫారసులను అమలుకు పునుకున్నది కాని అగ్రవర్ణాలనుండి అనేక వ్యతిరేకత వచ్చింది అయినా విశ్వనాథ ప్రతాప్ సింగ్ ప్రభుత్వం పడిపోయినప్పటికీ

కేంద్ర ప్రభుత్వ విద్యా ఉద్యోగాల్లో 27% ఓ బి సి రిజర్వేషన్ అమలుచ్చేసిందన్నారు. వీటితో పాటు 2లేదా 3 సిఫారసులను అమలు చేసినారు ఆ తర్వాత వచ్చిన ప్రధానమంత్రి పీవీ నరసింహారావు కాంగ్రెస్ ప్రభుత్వం క్రిమిలేయర్ తీసుకవచ్చింది ప్రస్తుతం ఉన్న ఆదాయం 8 లక్షలు దాటితే వారు రిజర్వేషనకు అనర్హులు గా నిర్ణయించారని తెలిపారు.

**మండల కమిషన్ ప్రధాన సిఫార్సులు**

1). ప్రైవేట్ రంగంలో రిజర్వేషన్ , 2). రాష్ట్రాల్లో బలమైన కోర్పిరేషన్స్ ఏర్పాటు, 3). బీసీలకు ప్రత్యేక బడ్జెట్ ఏర్పాటు, 4). భూమి పంపిణి ఆర్థిక వనరుల్లో ప్రత్యేక వాటా, 5). బ్యాంకు రుణాల్లో బీసీలకు ప్రత్యేక వాటా 6). చట్ట సభల్లో ప్రతినిధ్యం కోసం ప్రత్యేక చర్యలు 7). క్రిమిలేయారును చట్టభద్దంగా న్యాయ బద్దంగా అమలుచ్చేయాలు 8). సమయను సారంగా బీసీ జనగనన , 9). గ్రామీణ బీసీ ల అభివృద్ధికోసం ప్రత్యేక చర్యలు 10). విటన్నిటిని అమలు చేయడానికి ఒక ప్రత్యేక సంస్థ ఏ విదంగా 15 సిఫార్సులను మండల్ కమిషన్ అప్పటి ప్రభుత్వానికి సిఫార్సు చేసింది కాని ప్రభుత్వాలు నేటి వరకు మండల్ కమిషన్ గురించి మాట్లాడటం లేదు మండల్ కమిషన్ ను సంపూర్ణనంగా అమలుచ్చేస్తే ఓబీసీ లు దేశవ్యాప్తంగా అభివృద్ధి చెందేవరన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వాలు మండల్ కమిషన్ సిఫారసులను అమలుమీద ద్రుష్టి పెట్టాలి దేశాభివృద్ధి అంటే మిలియనర్స్ బిలియనిర్స్ అభివృద్ధి కాదు సాధారణ సగటు మనిషి అభివృద్ధి నిజమైన అభివృద్ధ కాబట్టి బీసీ లంతా సంగతిట్టామై మండల్ కమిషన్ అమలుకోసం పోరాటాలు చేయాలి లేదంటే ఇంకా ఎన్ని దశబ్దాలు అయినా మన బతుకులు మారవు అధికారంలో భాగస్వామ్యం రాదు వనరులలో వాటా లభించదు రాయితీలు కాదు, రాగ్యధికారమే మన నినాదం కావాలన్నారు. తద్వారని బీసీలకు మేలు జరుగుతుందని తెలిపారు.

# హీరో శ్రీకాంత్‌ను అభినందించిన తెలుగు సారస్వత పరిషత్

- హీరో శ్రీకాంత్ ను అభినందించిన తెలుగు సారస్వత పరిషత్
- క్షేమంగా వెళ్లి లాభంగా రండి సినిమా విడుదలై 25 సంవత్సరాల సందర్భంగా శుభాకాంక్షలు
- సినీ నిర్మాత ఎడిటర్ మోహన్ ను సైతం అభినందించిన సభ్యులు
- తెలుగు భాషా పరిజ్ఞానంను తెలుగు సార్వసత పరిషత్ కృషి చేస్తుంది



హైదరాబాద్, మేజర్ న్యూస్: క్షేమంగా వెళ్లి లాభంగా రండి సినిమా విడుదలై 25 సంవత్సరాలు అయిన సందర్భంగా ఆ చిత్ర దర్శకులు రాజా వన్నెం రెడ్డిని ఆ సినిమా హీరో, నటులు శ్రీకాంత్ ని జాతీయ తెలుగు సారస్వత పరిషత్ తరపున అభినందించడం జరిగింది. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ముందుగా 25 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా కేక్ కట్ చేసి హీరో శ్రీకాంత్ సినిమా షూటింగ్ సందర్భంగా జరిగిన అనుభవాలు, ఆ సినిమా విజయానికి కారకులైన వారందరినీ అభినందించడం జరిగింది. అప్పుడే పాతిక సంవత్సరాలు అయిపోయాయని ఆశ్చర్యపడ్డారు. ఆ సినిమా నిర్మాత ఎడిటర్ మోహన్ ను ఆ సినిమాలో నటించిన వారి అందరి సహకారం వల్ల ఆ సినిమా అద్భుత విజయం సాధించిందని అన్నారు. సినిమా దర్శకులైన రాజ వన్నెము రెడ్డిని శ్రీకాంత్ అభినందించారు. రాజా వన్నెం రెడ్డికి ఇది మొదటి సినిమా అని, ఆ సినిమాని అద్భుతంగా తీసి ప్రేక్షకులకు కి ఎంతో ఆనందం కలిగించారని, హైదరాబాదులో ఓడియన్ థియేటర్లో 100 రోజుల ఆ సినిమా ఆడటం తనికి ఇంకా గుర్తుందని, తెలుగు రాష్ట్రాల్లో ఎన్నో థియేటర్లో ఆ చిత్రం వంద రోజులు పండగ చేసుకుని మరపురాని అనుభూతిని కలిగించిందని అన్నారు. రాజా వన్నెము రెడ్డి మాట్లాడుతూ ఆ సినిమాలో దర్శకుడిగా తనకు అవకాశం ఇచ్చిన ఎడిటర్ మోహన్ ను వారి సతీమణి ను తలుచుకుని వారికి కృతజ్ఞతలు తెలియజేశారు. ప్రముఖ నిర్మాత తుమ్మలపల్లి రామ సత్యనారాయణ మాట్లాడుతూ శ్రీకాంత్ నిర్మాతలు హీరో అని, నిర్మాతల క్షేమం కోరే ఉత్తమ నటుడు అని ఎన్ని సంవత్సరాలు అయినా శ్రీకాంత్ గ్లామర్ లో ఏ మాత్రం వాసి తగ్గలేదని అన్నారు. ఈ కార్యక్రమాన్ని జాతీయ తెలుగు సారస్వత పరిషత్ కార్య నిర్వాహక అధ్యక్షులు కేశిరాజు రాంప్రసాద్ మాట్లాడుతూ రాజా వన్నెం రెడ్డి అద్భుతంగా ఈ చిత్రాన్ని తీర్చిదిద్దారని వారిని అభినందించారు. తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఈ చంద్రహాస్, డాక్టర్ ఏ వి ఆర్ మూర్తి, పద్మ వర్మ అల్లూరి ఈ కార్యక్రమం నిర్వహణలో పాల్గొన్నారు.

# ప్రపంచ క్యాన్సర్ దినోత్సవం సందర్భంగా
# రెనోవా హాస్పిటల్స్ ఆధ్వర్యంలో భారీ క్యాన్సర్ అవగాహన బైక్ ర్యాలీ




హైదరాబాద్,మేజర్ న్యూస్ ప్రతినిధి: ప్రపంచ క్యాన్సర్ దినోత్సవాన్ని పురస్కరించుకొని, క్యాన్సర్ పట్ల ప్రజల్లో అవగాహన పెంచే లక్ష్యంతో రెనోవా గ్రూప్ ఆఫ్ హాస్పిటల్స్ బుధవారం నగరంలో 300 బైకులతో భారీ అవగాహన బైక్ ర్యాలీని నిర్వహించింది. “క్యాన్సర్‌ను జయించడం సాధ్యమే -- భయం వీడండి, అవగాహనే మీ రక్షణ కవచం” అనే నినాదంతో ఈ కార్యక్రమం ఘనంగా జరిగింది. క్యాన్సర్ నివారణ, ముందస్తు గుర్తింపు, క్రమమైన స్క్రీనింగ్ ప్రాముఖ్యతపై ప్రజలను చైతన్యవంతుల్ని చేయడం ఈ ర్యాలీ ప్రధాన ఉద్దేశ్యం. రెనోవా సెంచరీ హాస్పిటల్స్--బంజారా హిల్స్, రెనోవా సౌమ్య క్యాన్సర్ సెంటర్--కార్ఖానా, డిడిహెచ్ రెనోవా క్యాన్సర్ సెంటర్--విద్యానగర్, రెనోవా బిబి క్యాన్సర్ హాస్పిటల్--మలక్‌పేట్ నుంచి బయలుదేరిన బైక్ ర్యాలీలు నినాదాలు, ప్లకార్డులతో హుస్సేన్ సాగర్ వెస్ట్ పార్క్, నెక్లెస్ రోడ్ వద్ద సమ్మేళనం అయ్యాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా త్రినాథ్ నరుకుల్లా, కమాండెంట్, స్పెషల్ ప్రొటెక్షన్ ఫోర్స్, తెలంగాణ హాజరై మాట్లాడారు. ఒకప్పుడు ప్రాణాంతకంగా భావించిన క్యాన్సర్, నేడు సమయానికి గుర్తించి సరైన చికిత్స అందిస్తే నియంత్రించదగినదిగా, అనేక సందర్భాల్లో పూర్తిగా నయం అయ్యే వ్యాధిగా మారిందని ఆయన తెలిపారు. ఇటువంటి అవగాహన కార్యక్రమాలు ప్రజలలో అపోహలను తొలగించడంలో కీలకమని పేర్కొంటూ రెనోవా హాస్పిటల్స్ సేవలను ఆయన అభినందించారు. గౌరవ అతిథిగా పాల్గొన్న కె. శశి శ్రీ, అడిషనల్ డైరెక్టర్ (అడ్మినిస్ట్రేషన్), డైరెక్టరేట్ ఆఫ్ పబ్లిక్ హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ మాట్లాడుతూ, మహిళల ఆరోగ్య పరిరక్షణలో ముందస్తు గుర్తింపు, క్రమమైన స్క్రీనింగ్, ఆరోగ్యకర జీవనశైలి అత్యంత కీలకమని అన్నారు. మహిళలు బ్రెస్ట్ సెల్ఫ్ ఎగ్జామినేషన్ వంటి స్వీయ పరీక్షలను క్రమం తప్పకుండా చేయాలని, అనుమానాస్పద లక్షణాలు కనిపిస్తే వెంటనే వైద్యులను సంప్రదించాలని సూచించారు. డా. శ్రీనివాస్ జూలూరి, చీఫ్ కన్సల్టెంట్ సర్జికల్ ఆంకాలజిస్ట్ మాట్లాడుతూ ఆధునిక వైద్య సాంకేతికతలతో క్యాన్సర్ చికిత్సలో విప్లవాత్మక మార్పులు వచ్చాయని తెలిపారు. సమయానికి చికిత్స అందితే క్యాన్సర్‌ను జయించడం సాధ్యమని, ఆరోగ్యకర జీవనశైలే క్యాన్సర్‌కు ఉత్తమ రక్షణ అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో డా. ఇండీవర్ కిరణ్ (మెడికల్ డైరెక్టర్), డా. హేమంత్ కుమార్, డా. పి. సత్య దత్తాత్రేయ,డా. రాజేష్ బొల్లం,డా.ఎల్. యుగంధర్ శర్మ, డా. సయ్యద్ అక్రమ్ కె, డా. మహమ్మద్ అబ్దుల్ అజీమ్, రెనోవా గ్రూప్ సీఓఓ రవీంద్రనాథ్ గరగ, సీటీఓ జనార్ధన్ తదితర వైద్యులు, సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొని క్యాన్సర్ అవగాహన సందేశాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లారు.

# ఫిబ్రవరి 12న దేశ వ్యాప్త సమ్మెను జయప్రదం చేద్దాం

## డి.సి కి సమ్మె నోటీస్ అందజేసిన సిఐటీయు నాయకులు



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ః ఫిబ్రవరి 12 వ తేదీన జరుగనున్న దేశ వ్యాప్తసమ్మెను జయప్రదం చేయాలని సిఐటియు నాయకులు కోరారు. ఈ మేరకు హయత్‌నగర్ సర్కిల్ డిప్యూటీ కమీషనర్ ను కలిసిన సిఐటియు నాయ కులు సమ్మె నోటీస్ అందజేశారు. ఈ సందర్భంగా సిఐటియు రంగారెడ్డి జిల్లా మాజీ ఉపాధ్యక్షులు కీసరి నర్సిరెడ్డి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని, కార్మికులకు కనీస వేతనం 26 వేల రూపాయలు చెల్లించాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, నూతన విద్యుత్ బిల్లును ఉపసంహరించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు హయత్‌నగర్ సర్కిల్ కన్వీనర్ చింతపల్లి కృష్ణయ్య, జిహెచ్‌ఎమ్‌సి కార్మికుల సంఘం రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు ఆలేటి ఎల్లయ్య, ట్రాన్స్‌పోర్ట్ కార్మికుల సంఘం అధ్యక్షులు ముషం నరహరి తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ సిద్ది వినాయక హిల్స్ కాలనీలో సిసి రోడ్ల నిర్మాణానికి శంఖుస్థాపన



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ః బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ పరిధిలోని శ్రీ సిద్ది వినాయక హిల్స్ కాలనీలో 19 లక్షల రూపాయల నిధులతో చేపట్టనున్న సిసి రోడ్ల నిర్మాణానికి బుధవారం కార్పోరేటర్ మొద్దు లచ్చిరెడ్డి శంఖుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాలనీలో సిసి రోడ్ల నిర్మాణం పనులు త్వరలోనే ప్రారంభమవుతాయని, దశల వారిగా కాలనీలోని ప్రతి సమస్యను పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు సుబ్బరావు యాదవ్, ఉపాధ్యక్షులు శ్రీనివాస్‌యాదవ్, గీతారాణి, ప్రధాన కార్యదర్శి మహేందర్‌రెడ్డి, కోశాధికారి సుధాకర్‌రెడ్డి, సంయుక్త కార్యదర్శి ప్రసాద్, రామిరెడ్డి, సలహాదారులు కైలాస్‌పతి, భాస్కర్, బ్రహ్మయ్య, కార్యవర్గ సభ్యులు సంపత్‌కుమార్, వెంకటేశ్వర్‌రావు, శ్రీ కాంత్, భారతి, బిజెపి డివిజన్ ప్రధాన కార్యదర్శి గంగం ప్రేమ్‌నాద్, విష్ణువర్ధన్‌రెడ్డి, సురేష్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# చేనేత కార్మికుల రుణ మాఫీ నిధులు విడుదల చేయండి

## చేనేత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు వనం శాంతి కుమార్



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ః చేనేత కార్మికులకు రుణమాఫీ అమలు చేయడానికి వీలుగా 16 కోట్ల రూపాయల నిధులను విడుదల చేయాలని చేనేత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు వనం శాంతికుమార్ కోరారు. ఈ మేరకు కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి ముషం నరహరితో కలిసి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి (ఓ.ఎస్.డి ) విద్యాసాగర్‌కు చేనేత కార్మిక సంఘం నాయకులు వినతి పత్రం సమర్పించారు. 2024 సెప్టెంబర్ ఎల్బీనగర్‌లో జరిగిన పద్మశాలి సంఘం సభలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చేనేత కార్మికుల లక్ష లోపు బ్యాంక్ రుణాలను మాఫీ చేస్తామని ప్రకటించి ఏడాదిన్నర దాటిందని గుర్తు చేశారు. రుణమాఫికి సంబందించిన 33 కోట్ల రూపాయలకు జి.ఓ ఇచ్చి చేతులు దులుపుకున్నారని ఆరోపించారు. చేనేత పారిశ్రామిక సహకార సంఘాల క్యాష్ క్రెడిట్ రుణమాఫి, 12 సంవత్సరాల నుండి ఎన్నికలు జరుపకుండా ఉన్న సహకార సంఘాలకు ఎన్నికలు జరపాలని, షరతులు లేకుండా చేనేత భరోసా పథకం అమలు చేయాలని ఈ సందర్భంగా వారు ఇచ్చిన వినతి పత్రంలో కోరారు.

# పురోగతిలో ఉన్న ప్రాజెక్టులను సందర్శించిన ఎండి అశోక్ రెడ్డి

## గోదావరి 2,3, ఎస్టీపీ, నియోపోలీస్ ప్రాజెక్టు పనుల పరిశీలన



హైదరాబాద్ మేజర్ న్యూస్ (సిటీ ప్రతినిధి):జలమండలి ఆధ్వర్యంలో పురోగతిలో ఉన్న ప్రాజెక్టులు గోదావరి 2,3, అమృత్ 2.0 ఎస్టీపీ ప్రాజెక్టు, నియో పోలీస్... నీటి సరఫరా ప్రాజెక్టులను బుధవారం జలమండలి ఎండీ అశోక్ రెడ్డి సందర్శించారు. అందులో బాగంగా మొదటగా ఖానాపూర్ లో గోదావరి 2ు3 ప్రాజెక్టుల భాగంగా నిర్మిస్తున్న డబ్ల్యూటీపీ (వాటర్ ట్రీట్మెంట్ ప్లాంట్) నిర్మాణ పనులను పరిశీలించారు.నియోపోలీస్ సమగ్ర మంచినీటి సరఫరా కోసం చేపట్టిన బ్యాలెన్సింగ్ రిజర్వాయర్, పంపింగ్ స్టేషన్, డబ్ల్యూటీపీ సంబంధించిన భూ కేటాయింపు పై.. హెచ్ఎండీఏ ఉన్నత అధికారులతో కలిసి చర్చించారు. భవిష్యత్తు అవసరాలను దృష్ట్యా నీటి సరఫరా సేవలకై భూ కేటాయింపులో సరైన నిర్ణయం తీసుకోవాలని సూచించారు.అలాగే, హెచ్ఎండీఏ నియో పోలీస్ ప్రాంతంలో అభివృద్ధి చేసిన మంచినీరు పైపులైన్ల, సీవరేజ్ లైన్ల నిర్మాణ వివరాలను లెవల్స్ తో సహా జలమండలికి సమర్పించాలని కోరారు. జలమండలి ఈ ప్రాంతంలో తాగునీరు సరఫరా చేయడానికి రెండు 2.5 మిలియన్ లీటర్ల రిజర్వాయర్లను నిర్మిస్తోంది. ఈ రిజర్వాయర్ల వల్ల ఏయే ప్రాంతాలకు గ్రావిటీ ద్వారా మంచినీరు సరఫరా చేయగలమో అధికారులను అడిగి తెలుసుకున్నారు. నియోపోలీస్ లో భూమిరేటు అత్యధికంగా పలుకుతున్న నేపథ్యంలో రెండు రిజర్వాయర్లను రెండు ఫ్లోర్ల లాగా నిర్మిస్తే మిగిలిన ఖాళీ స్థలం భవిష్యత్తు అవసరాలకు ఉపయోగ పడుతుందని అభిప్రాయపడ్డారు. ఈ విధంగా రిజర్వాయర్ల నిర్మాణానికి టెక్నికల్ గా సాధ్యసాధ్యాలను అధ్యయనం చేయాలని అధికారులను ఆదేశించారు.అనంతరం జంట జలాశయాలలోకి మురుగు చేరకుండా జలమండలి నాలుగు ఎస్టీపీల నిర్మాణం చేపట్టింది. అందులో భాగంగా జన్వాడలో బుల్కాపూర్ నాలా వద్ద నిర్మిస్తున్న 4 ఎమ్మెల్డీల సామర్థ్యం కలిగిన ఎస్టీపీ పనులను పరిశీలించారు.మొదటగా పీటీయూ(ప్రైమరీ ట్రీట్మెంట్ ప్లాంట్) నిర్మాణ పురోగతిని తెలుసుకున్నారు. ఈ ఎస్టీపీకి క్యాచ్ మెంట్ ప్రాంతాల వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఆయా గ్రామాల నుంచి వెలువడే మురుగును ఈ ఎస్టీపీకి తరలించడానికి ట్రంక్ మెయిన్ల నిర్మాణానికి ప్రణాళికను రూపొందించుకోవాలని అధికారులను ఆదేశించారు. దానికోసం హెచ్ఎండీఏ, ఇరిగేషన్, హైడ్రా అధికారులతో సమన్వయంతో పనిచేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో హెచ్ఎండీఏ మెట్రోపాలిటన్ జాయింట్ కమీషనర్ (సబ్-అర్బన్) ఉపేంద్ర రెడ్డి, జలమండలి ప్రాజెక్ట్ డైరెక్టర్ టీవీ శ్రీధర్, జీఎంలు, హెచ్ఎండీఏ ఉన్నతాధికారులు, నిర్మాణ సంస్థల ప్రతినిధులు, సైట్ ఇంజనీర్లు పాల్గొన్నారు.

# ప్రశాంత్‌నగర్‌లో డిసి వంశీకృష్ణతో కలిసి పర్యటించిన కార్పోరేటర్ రాగుల వెంకటేశ్వర్‌రెడ్డి

వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃవనస్థలిపురం డివిజన్ పరిధిలోని ప్రశాంత్‌నగర్ కాలనీలో కార్పోరేటర్ రాగుల వెంకటేశ్వర్‌రెడ్డి డిప్యూటీ కమీషనర్ వంశీకృష్ణ, కాలనీ వాసులతో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా కాలనీలోని రోడ్లు, డ్రైనేజీ సమస్యలు, హుడా పార్క్ పరిస్థితి ఇతర సమస్యలను ప్రత్యక్షంగా పరిశీలించారు. ముఖ్యంగా కాలనీలో సరైన డ్రైనేజీ లేకపోవడం వల్ల మురుగునీరు నిలిచిపోతుందని, హుడా పార్క్‌ను అభివృద్ధి చేయాలని, వీధి కుక్కల బెడద ఎక్కువగా ఉందని కాలనీ వాసులు తెలిపారు. త్వరితగతిన సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని ఈ సందర్భంగా కార్పోరేటర్ రాగుల కాలనీ వాసులకు హామీ ఇచ్చారు. కార్యక్రమంలో హైదరాబాద్ మార్కెట్ కమిటి డైరెక్టర్‌లు నేలపాటి రామారావు, పాశం అశోక్‌గౌడ్, ఈఈ నాగేందర్, డిఇ కన కయ్య, వాటర్‌వర్క్స్



ఎఇ సాయి శ్రీనివాస్, ఎఎంహెచ్ఓ నీలిమ, విద్యుత్ డిఇ పావని, ఏఈ విఘ్నేశ్వరి కాలనీ వాసులు పాల్గొన్నారు.

# జాగృతి అధ్యక్షురాలు కవిత మాటలను బిసిలు నమ్మకూడదు

- బిసి ఉద్యమాన్ని అణిచివేయడానికి కొత్త కుట్రలు
- 10 ఏళ్ల అధికారంలో ఉన్నపుడు నోరు విప్పని కవిత
- బిసి జన చైతన్య వేదిక జాతీయ అధ్యక్షుడు డాక్టర్ దాసరి అజయ్ కుమార్ యాదవ్



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃజాగృతి అధ్యక్షురాలు కవిత మాటలను బిసి నాయకులు, బిసి ప్రజలు నమ్మకూడదని బిసి జన చైతన్య వేదిక జాతీయ అధ్యక్షుడు డాక్టర్ దాసరి అజయ్ కుమార్ యాదవ్ అన్నారు. 10 సంవత్సరాలు కవిత తండ్రి కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నపుడు కవితకు బిసిలు గుర్తుకు రాలేదన్నారు. ఏనాడు కూడా బిసి ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల గురించి బిసి రిజర్వేషన్ల గురించి నోరు విప్పలేదన్నారు. కవిత బిసి ఉద్యమాన్ని అణిచి వేయడానికి కుట్రలు చేస్తుందని అజయ్ కుమార్ యాదవ్ ఆరోపించారు. ఉవ్వెత్తున సాగుతున్న బిసి ఉద్యమాన్ని జాగృతిలో బిసి నాయకులను చేర్చుకునే కుట్ర చేస్తుందన్నారు. కవిత చేసే బిసి ఉద్యమంలో అగ్రవర్ణాల ముందస్తు రాజకీయ కుట్రల తోనే బిసి ఉద్యమాన్ని చేస్తుందన్నారు. అగ్ర వర్ణ నాయకులు బిసిలకు చేసింది ఏమి లేదని, బిసి సమాజం ఈ విషయాన్ని గుర్తించాలని కోరారు.

# ఫ్రెండ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో క్యాన్సర్ వ్యాధిపై అవగాహన



మియాపూర్,మేజర్ న్యూస్ : క్యాన్సర్ ప్రాణాంతకమే అయిన నివారించే వ్యాధి ప్రతి ఒక్కరు గుర్తించాలని అన్నారు.శనివారం ప్రపంచ క్యాన్సర్ దినోత్సవం సందర్భంగా మియాపూర్ డివిజన్ పరిధిలో గల ఆర్ బి ఆర్ కాంప్లెక్స్ 4వ బ్లాక్ లో మహిళలకు క్యాన్సర్ వ్యాధి పై ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కన్వీనర్ తాడి బోయిన రామస్వామి ఆధ్వర్యంలో అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సిటిజన్ హాస్పిటల్ అమెరికన్ ఆంకాలజీ ఇన్స్టిట్యూట్ కి చెందిన రేడియేషన్ ఆంకాలజిస్ట్ డాక్టర్ మల్లిక్ సింగరాజు పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఆరోగ్యవంతమైన ఆహారం తీసుకోవాలని సూచించారు. ఆయిల్ ఫుడ్‌కు దూరంగా ఉండాలని, కౌమార దశలో బాలికలకు నాన్ వైలన్ వాక్సినేషన్ వేసినట్లైతే కొన్ని రకాల క్యాన్సర్లను రాకుండా రక్షించుకోవచ్చునన్నారు." మన శరీరంలోని కణాలు నియంత్రణ లేకుండా పెరిగిపోవడమే క్యాన్సర్ వ్యాధి " అని అన్నారు. "ఇది నెమ్మదిగా మొదలై లక్షణాలు కనిపించే సమయానికి తీవ్రమవుతుంది. అందుకే అవగాహన చాలా అవసరం. ప్రపంచవ్యాప్తంగా ఈ వ్యాధి బారిన పడి లక్షలాది మంది ప్రాణాలు కోల్పోవడంతో పాటు ఆర్థిక నష్టం కూడా జరుగుతూవుంది. ఈ వ్యాధి కేవలం ఒకరి జీవితానికే కాదు, ఒక కుటుంబానికే కాదు, మొత్తం సమాజాన్ని ప్రభావితం చేస్తున్న వ్యాధి. క్యాన్సర్ ను ముందస్తుగానే గుర్తిస్తే పూర్తిగా నయమయ్యే వ్యాధి. క్యాన్సర్ లో సుమారు 144 రకాలు ఉన్నాయి. తల వెంట్రుక దగ్గరనుండి కాలి గోరు వరకు ఏ భాగానికైనా ఈ వ్యాధి రావచ్చు. మగవారిలో ఓరల్ క్యాన్సర్, ఊపిరితిత్తుల, ప్రోస్టేట్, కొలొరెక్టివ్, కడుపు, లివర్ మొదలగు భాగాలలో ఈ వ్యాధి ఎక్కువగా వస్తుంది. అలాగే మహిళలు బ్రెస్ట్ క్యాన్సర్(మామోగ్రఫీ), గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ (పాప్స్మియర్), ఊపిరితిత్తులు, థైరాయిడ్ మరియు కొలొరెక్టివ్ క్యాన్సర్ వ్యాధుల బారిన ఎక్కువగా పడుతున్నారు " అని అన్నారు.ఈ కార్యక్రమంలో అపార్ట్ మెంట్ వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులు శ్రీనివాసరావు, మున్నా భాయ్ మరియు ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు కస్తూరి, రఘునాధరావు, విష్ణు ప్రసాద్, శివరామ రెడ్డి , హాస్పిటల్ ప్రతినిధులు శ్రీశైలం మరియు జాకీర్ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

## ఉస్మానియా ఆసుపత్రి చర్మ వ్యాధి వైద్యుడికి మానవతా చర్మరోగ శాస్త్ర పురస్కారం-2025 అవార్డు ప్రదానం

సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః ఉస్మానియా ఆసుపత్రిలోని చర్మవ్యాధి విభాగాధిపతి విధులు నిర్వహిస్తున్న డా. భూమేష్ కుమార్‌కు మానవతా చర్మరోగ శాస్త్ర పురస్కారం-2025 అవార్డు లభించింది. దక్షిణ భారతదేశంలోనే అత్యున్నతమైన అవార్డును ఉస్మానియా ఆసుపత్రిలోని చర్మ వ్యాధి విభాగాధిపతికి లభించడం ఎంతో హర్షనీయం. ఈ సందర్భంగా ఉస్మానియా ఆసుపత్రికి చెందిన సీనియర్ రెసిడెంట్లు,పి.జి.లు,హౌస్ సర్జన్లు,వైద్య విద్యార్థులు ఆయననుకల్సి పుష్పగుచ్చం అందజేసి ఘనంగా సత్కరించి, అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా డా. భూమేశ్‌కుమార్ మాట్లాడుతూ గ్రామీణ వ్యవసాయ కుటుంబంనుంచి వచ్చిన తాను కుష్టు,చర్మ వ్యాధులతో బాధపడేవారిని సమాజం ఏవిధంగా దూరంగా పెట్టేవారిని చూసి,తాను ఎంతో చలించిపోయానని ఆయన తను పాత జ్ఞాపకాలను గుర్తు చే సుకున్నారు. చర్మ వ్యాధులను పట్టుకోడానికి ఎంతో వెనుకంజవేస్తే చర్మ రోగులకు తనవంతుగాసేవలందిస్తూ వారిలో ఆత్మవిశ్వాసం పెంపొందించేందుకే ఈ విభాగాన్ని ఎంతో ఇష్టంతో ఏన్నుకున్నందుకే,నేడు తనకు ఈ అరుదైన అవార్డును అందుకునే భాగ్యం లభించిందని ఆయన చెప్పారు.

## మైనార్టీ యువతకు వివిధ కోర్సుల్లో ఉచిత శిక్షణకు అర్హతగల అభ్యర్థులనుంచి దరఖాస్తుల ఆహ్వానం-ఇలియాస్ అహ్మద్

సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః అర్హత కలిగిన మైనార్టీ యువతీ,యువకులనుంచి ఉచిత శిక్షణకోసం దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి ఇలియాస్ అహ్మద్ ఓ ప్రకటనలో తెలిపారు. దరఖాస్తుల స్వీకరణకు ఈనెల 4వ తేదినుంచి 13వ తేదిలోగా పూర్తి చేసిన దరఖాస్తులను సమర్పించాలన్నారు. శిక్షణకు ఏంపికైనా దరఖాస్తుదారులకు మూడు నెలలపాటు ట్రైనింగ్ అందించడం జరుగుతుందని,ఈ శిక్షణలో 26 రకాల కోర్సులు అందించడం జరుగుతుందన్నారు. ఈ కోర్సులో చేరేందుకు ముస్లీంలు,బౌద్ధులు,జైనులు,ఫార్సీలు,సిక్కులు తగిన అర్హులని,అభ్యర్థి వయస్సు 18నుంచి 35 సంవత్సరాల మధ్య వయస్సు ఉండాలని, స్థానిక మండల తహసిల్దార్ జారీ చేసిన తాజా ఆదాయ ధృవీకరణ పత్రం లేదా తెల్ల రేషన్ కార్డు కాపీ,అభ్యర్థి తల్లిదండ్రుల వార్షిక ఆదాయం,గ్రామీణ ప్రాంతాల్లో అయితే రూ 1.5లక్షలు, పట్టణ ప్రాంతాల్లో రూ 2.00 లక్షలలోపు ఉండాలన్నారు. జాబితాలో చూపిన విధంగా ఏంచుకున్న శిక్షణ కోర్సుకు అనుగుణంగా అభ్యర్థికి కనీస విద్యార్హతలు తప్పని సరిగ్గా ఉండాలన్నారు. అర్హత కలిగిన మైనార్టీ అభ్యర్థులు జిల్లా మైనార్టీ సంక్షేమ కార్యాలయంలో ఆధార్ కార్డు,అర్హత సర్టిఫికేట్,రెండు ఫోటోలు, వార్షిక ఆదాయ ధృవీకరణ పత్రం కాపీలను జతపర్చి,జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి కార్యాలయం,నాంపల్లి హజ్ హౌస్‌లోని 6వ అంతస్తులోని తమ కార్యాలయంలో నమోదు చేసుకోవాలన్నారు.

## మజ్లీస్ పార్టీ మాజీ ఎమ్మెల్యే సయ్యద్ అహ్మద్ పాష ఖాద్రీ మృతిపట్ల ప్రగాఢ సంతాపంను వ్యక్తంచేసిన పలువురు ప్రముఖులు



సిటీబ్యూరో, మేజర్ న్యూస్ః మజ్లీస్ పార్టీ మాజీ ఏమ్మెల్యే సయ్యద్ అహ్మద్ పాష ఖాద్రీ (71) మంగళవారం రాత్రి ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందారు. సయ్యద్ అహ్మద్ పాష ఖాద్రీ గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతూ,చికిత్స నిమిత్తం ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చేరారు. చికిత్స పొందుతూ ఆయన మంగళవారం రాత్రి తుది శ్వాసను విడిచిపెట్టినట్లు ఆసుపత్రి వైద్యులు ప్రకటించారు. దీంతో మజ్లీస్ పార్టీ నేతలు,కార్యకర్తలు, ఆయన కుటుంబీకులు,బంధు,మిత్రులు తీవ్ర షాక్‌కు గురిఅయ్యారు. మృతి చెందిన మాజీ ఏమ్మెల్యే సయ్యద్ అహ్మద్ పాషా ఖాద్రీ గత నాలుగు సార్లు పాత నగరం ఏమ్మెల్యేగా ఏన్నికై,నియోజకవర్గం ప్రజలకు తమవంతు బాధ్యతగా పార్టీ ఆధీష్టానం ఆదేశాలమేరకు నియోజకవర్గ ప్రజల సమస్యల పరిష్కారంకోసం రాజీలేని పోరాటం చేశారని పలువురు గుర్తు చేసుకుని,కన్నీటి పర్యంతం అయ్యారు. మృతి చెందిన సయ్యద్ అహ్మద్ పాష ఖాద్రీకి,మజ్లీస్ పార్టీ నేత స్వర్గీయ సలాఉద్దీన్ ఓవైసీకి అత్యంత సన్నిహితులు. ఈ సందర్భంగా మహేశ్వరం ముస్లీం వెల్ఫేర్ సోసైటీ అధ్యక్షులు షేఖ్ హాజీ బాబా,కాంగ్రెస్ పార్టీ మండల మైనార్టీ సెల్ మండల చైర్మన్ మహ్మద్ ఇర్షాద్‌లు మాట్లాడుతూ సయ్యద్ అహ్మద్ పాషా ఖాద్రీ ఏమ్మెల్యేగా నాలుగు సార్లు గెలిచి, నియోజకవర్గం ప్రజలకు ఎంతో అండగా నిలిచి,నియోజకవర్గాన్ని ఎంతో అభివృద్ధి చేశారని,ఆయన మరణం మజ్లీస్ పార్టీకి, పాత నగరం ప్రజలకు తీరని దుఃఖానికి గురిచేసిందని,తెలంగాణ ప్రజలుసైతం అహ్మద్ పాష ఖాద్రీని ఏప్పటికి మర్చిపోరని,మృతి చెందిన మాజీ ఏమ్మెల్యే కుటుంబీలకు తమ ప్రగాఢ సానుభూతిని వారు వ్యక్తంచేశారు.

# ఆదర్శంగా నిలుస్తున్న సీనియర్ సిటిజన్స్

## ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్



సనత్ నగర్,మేజర్ న్యూస్:తమ వయసును లెక్క పెట్టకుండా సమాజానికి సేవ చేయాలనే లక్ష్యంతో పని చేస్తున్న సీనియర్ సిటీజన్స్ ప్రతి ఒక్కరికీ ఆదర్శంగా నిలుస్తున్నారని మాజీమంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు.బుధవారం సనత్ నగర్ డివిజన్ లోని మోడల్ కాలనీలో గల సంస్కృతి హాల్ లో సాయి అధ్యక్షతన ఏర్పాటు చేసిన సీనియర్ సిటీజన్స్ కు ప్రైజ్, సర్టిఫికెట్ ల పంపిణీ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా పాల్గొన్నారు.ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈ సంవత్సరం జనవరి 26 సందర్భంగా సీనియర్ సిటీజన్స్ కు నిర్వహించిన చెస్, క్యారమ్, మ్యూజిక్ చైర్ తదితర వివిధ రకాల క్రీడా పోటీలలో గెలుపొందిన విజేతలకు ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ చేతుల మీదుగా ప్రైజ్ లు, సర్టిఫికెట్ లను అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వివిధ రంగాలలో వివిధ హోదాలలో పనిచేసి రిటైర్మెంట్ పొందిన తర్వాత అంతా ఐక్యతతో అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తుండటం ఎంతో గొప్ప విషయం అన్నారు. ఇవే కాకుండా ఎంతో ఉత్సాహంగా క్రీడలలో పాల్గొనడం పట్ల సీనియర్ సిటిజన్ సభ్యులను అభినందించారు.సేవా కార్యక్రమాల తో పాటు మీ ఆరోగ్యం పట్ల కూడా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ వారిని కోరారు.రచయిత లను గౌరవించడం, ప్రతిభ కలిగిన వారిని ప్రోత్సహించడం వంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్న సీనియర్ సిటీజన్స్ ను నేను ఇప్పటి వరకు ఎక్కడా చూడలేదని చెప్పారు.అందుకే తనకు సీనియర్ సిటీజన్స్ అంటే ప్రత్యేక గౌరవం, అభిమానం ఉందని అన్నారు.నేటి తరం పిల్లలకు మన సంస్కృతి, పండుగల ప్రత్యేకత తెలవదని, విదేశాలలో మన సంస్కృతి, సాంప్రదాయాలను ఎంతో గొప్పగా, పండుగలు ఘనంగా జరుపుకుంటారని చెప్పారు.తల్లిదండ్రులు తమ పిల్లలకు సంస్కృతి, పండుగల విశిష్టత ను తెలియజేయాలని అన్నారు.ఈ సందర్భంగా రచయిత లావణ్య ను రసమయి బిరుదు ప్రధానం చేసి సన్మానించారు.అదేవిధంగా కవి బాలరాజ్ యాదవ్ ను సన్మానించారు.అనంతరం క్రీడలలో గెలుపొందిన వారికి ప్రైజ్ లు,సర్టిఫికెట్ లను పంపిణీ చేశారు.కార్యక్రమంలో కార్పొరేటర్ కొలన్ లక్ష్మి, డివిజన్ బిఆర్ఎస్ అధ్యక్షుడు కొలన్ బాల్ రెడ్డి, సీనియర్ సిటిజన్ కౌన్సిల్ అధ్యక్షుడు దూబే, ఆసరా ప్రాజెక్ట్ అధికారి శ్రీనివాస్, సీనియర్ సిటీజన్స్ పార్థసారధి, మానిక్ రావ్ పాటిల్, అనంత రెడ్డి, భద్రయ్య, రాములు తదితరులు పాల్గొన్నారు.

## శాంతిభద్రతలకు విఘాతం కలిగించేవారిపట్ల ప్రత్యేక నిఘా ఉంచాం-ఇన్‌స్పెక్టర్ ఏ.రాములు



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః శాంతిభద్రతలకు విఘాతం కలిగించేవారిమీద ప్రత్యేక నిఘా ఉంచామని, సంఘ వ్యతిరేక శక్తులమీద ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించినట్లు,సెన్సిటీవ్ ప్రాంతాల్లో పోలీసుల గస్తీని మరింత పెంచి,శాంతిభద్రతలను పరిరక్షస్తున్నట్లు,ఏవరైనా శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే ఏంతటి వారైనా వదిలిపెట్టేదిలేదని,వారిని నేరుగా జైలుకే పంపిస్తామని కుల్సుంపురా ఇన్‌స్పెక్టర్ ఏ. రాములు హెచ్చరించారు. బుధవారం ఆయన "మేజర్‌న్యూస్"తో మాట్లాడుతూ మంగళవారం రాత్రి జగ్‌నేకిరాత్ సందర్భంగా ఏలాంటి అవాంఛనీయమైన సంఘటనలు చోటుచేసుకోలేదని ,ప్రశాంత వాతావరణంలో జగ్‌నేకిరాత్ కొనసాగిందన్నారు. తమ పోలీస్ స్టేషన్ పరిధిలో ఏవరైనా శాంతిభద్రతలకు విఘాతం కలిగించే ందుకు ప్రయత్నిస్తే,వారిమీద కఠిన చర్యలు తప్పవని,అన్ని ప్రాంతాల్లో సి.సి.కెమెరాలను అమర్చడం జరిగిందని,ఏవరైనా నేరాలకు పాల్పడితే, వెంటనే వారిని పట్టించేందుకు సి.సి.కెమెరాలు ఎంతో దోహదం చేస్తాయన్నారు. ప్రధానంగా ఇరు వర్గాలకు చెందిన బస్తీలమీద ప్రత్యేక నిఘాను ఉంచడమేగాక,క్షేత్రస్థాయిలో తమ పోలీసులు అర్థరాత్రి వేళల్లో గస్తీగా పెట్రోలింగ్‌ను నిర్వహిస్తుంటారని,కమేళా బైపాస్ రోడ్డులోకూడ పోలీసుల పెట్రోలింగ్ గస్తీగా ఉంటుందన్నారు. ఇరు వర్గాల ప్రజల్లో చిచ్చుపెట్టి,శాంతిభద్రతలకు ఏవరైనా విఘాతం కలిగిస్తే,వారు ఏంతటివారైనా వదిలిపెట్టబోమని,వారి భరతం పడతామని ఇన్‌స్పెక్టర్ రాములు హెచ్చరించారు. అర్థరాత్రి పూట బస్తీల్లో గుర్తు తెలియని వ్యక్తులు అనుమానస్పదంగా సంచరిస్తే,నేరుగా తమ పోలీస్ స్టేషన్‌కు ఫోన్‌చేసి తగిన సమాచారం అందజేయాలని ఆయన కోరారు.

## హనుమాన్ దేవాలయంలో వార్షికోత్సవ ప్రత్యేక పూజలు



ఎర్రగడ్డ..మేజర్‌న్యూస్.. బోరబండ డివిజన్ వినాయక్‌రావునగర్‌లో గల శ్రీ హనుమాన్ దేవాయలంలో మూడవ వార్షికోత్స వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ మేరకు ఆలయంలో గణపతి హోమము, ఆంజనేయ స్వామికి అభిషేకాలు, ప్రత్యేక పూజలు నిర్వహించి సభ్యులు భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ ప్రధమ చైర్మెన్ జీ.లక్ష్మణ్ గౌడ్, పోచమ్మ ఆలయం కమిటీ అధ్యక్ష్యులు రవీందర్, పూజారులు కేశవ చార్యలు, అరుణ్, దశమత రెడ్డి, సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.

## కళ్యాణ లక్ష్మి , షాది ముబారక్‌ల చెక్కుల పంపిణి చేసిన ఎమ్మెల్యే దానం నాగేందర్




సోమాజిగూడ/మేజర్ న్యూస్: ఖైరతాబాద్ నియోజకవర్గ పరిధిలోని షేక్‌పేట్, ఖైరతాబాద్ మండలాల్లో శాదీ ముబారక్, కళ్యాణ లక్ష్మి పథకాల లబ్ధిదారులకు మాజీ మంత్రి, ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ చేతుల మీదుగా చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా కృషి చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఖైరతాబాద్ జిల్లా అధ్యక్షుడు మోత రోహిత్, మాజీ కార్పొరేటర్లు కృష్ణ యాదవ్, షరీఫ్, నర్సింగ్ రావు, భారతి నాయక్, డివిజన్ అధ్యక్షుడు నారీకల నరేష్ కుమార్, రాములు జవాన్, నాగేశ్వరరావు తదితర సీనియర్ నాయకులు పాల్గొన్నారు. లబ్ధిదారులు ప్రభుత్వానికి, ప్రజాప్రతినిధులకు కృతజ్ఞతలు తెలిపారు.

# మానసిక అస్వస్థతతో బాధపడుతున్న వ్యక్తి అదృశ్యం




సోమాజిగూడ/మేజర్ న్యూస్: బంజారా హిల్స్ ప్రాంతంలో మానసిక అస్వస్థతతో బాధపడుతున్న ఓ వ్యక్తి అదృశ్యమైన ఘటన చోటు చేసుకుంది. ఈ మేరకు గుంటుల సతీష్ తన తండ్రి బైటిపట్ల వెంకటయ్య అదృశ్యమైనట్లు బంజారా హిల్స్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. మహబూబ్‌నగర్ జిల్లా మక్తల్ మండలం మంతంగూడ గ్రామానికి చెందిన వెంకటయ్య గత కొంతకాలంగా మానసిక వ్యాధితో బాధపడుతున్నారని తెలిపారు. చికిత్స కోసం ఆయనను హైదరాబాద్ ఎర్రగడ్డ మానసిక వైద్యశాలకు తీసుకువచ్చినట్లు పేర్కొన్నారు. ఈ క్రమంలో 31-01-2026 న ఉదయం సుమారు 10:30 గంటల సమయంలో సమీపంలోని దుర్గాభవాని ఆలయం వద్ద కూర్చోబెట్టిన అనంతరం అక్కడి నుంచి అదృశ్యమైనట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు.ఆలయ పరిసరాలు, సమీప ప్రాంతాల్లో వెతికినా ఎలాంటి సమాచారం లభించలేదని తెలిపారు. వెంకటయ్య మానసికంగా అస్థిరంగా ఉండటంతో ఆయన భద్రతపై కుటుంబ సభ్యులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు, అదృశ్యమైన వ్యక్తి ఆచూకీ కోసం గాలింపు చర్యలు చేపట్టారు.

## గుర్తు తెలియని శవాన్ని స్వాధీనం చేసుకున్న కుల్సుంపురా పోలీసులు




సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః ఓ గుర్తు తెలియని 55నుంచి 60 సంవత్సరాల వయస్సుగల ఓ వృద్ధుడి శవాన్ని స్వాధీనం చేసుకున్న సంఘటన కుల్సుంపురా పోలీస్ స్టేషన్‌లో చోటుచేసుకుంది. గుర్తు తెలియని వృద్ధుడికి సంబంధించిన పూర్తి వివరాలను కుల్సుంపురా ఎస్.ఐ. శ్వేత తెలిపిన వివరాల ప్రకారం.... ఈనెల 3వ తేదిన డయల్ 100కు కేసరి హనుమాన్ దేవాలయం సమీపంలో ఓ గుర్తు తెలియని 55నుంచి 60 సంవత్సరాల వయస్సుగల ముస్లీం మతానికి చెందిన వృద్ధుడు రోడ్డు ప్రక్కన పడి ఉన్నట్లు తగిన సమాచారం లభించడంతో,తమ పోలీసు కానిస్టేబుళ్లు సాయి వెంకట్ పటేల్,గోవర్ధన్‌లు సంఘటన స్థలానికి చేరుకున్నారని ఆమె తెలిపారు. తామంతాకల్సి అక్కడే స్థానికుల సమక్షంలోనే శవానికి పంచనామా నిర్వహించి, అనంతరం శవాన్ని ఉస్మానియా మార్చ్యురీకి తరలించి,భద్రపరిచినట్లు ఆమె తెలిపారు. మృతుడి సంబంధితులు,కుటుంబీకులు ఏవరైనా శవాన్ని గుర్తు పడితే, వెంటనే తమ పోలీస్ స్టేషన్‌ను సంప్రదించాలని ఎస్.ఐ. శ్వేత కోరారు. ఈకేసును పోలీసులు కేసు నమోదు చేసుకుని ధర్యాప్తు చేస్తున్నారు.

## చార్మినార్‌లోని శ్రీభాగ్యలక్ష్మి అమ్మవారిని దర్శించుకున్న ఛార్‌థామ్ దేవాలయాల ప్రతినిధులను సత్కరించిన ఆలయ ట్రస్టీ శశికళ



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః చార్మినార్‌లోని చారిత్రాత్మకమైన శ్రీ భాగ్యలక్ష్మి అమ్మవారి దేవాలయాన్ని ఛార్‌థామ్ దేవాలయాలకు చెందిన ఆలయ ప్రతినిధులు గంగోత్రి మందిర్ పూజారి రావల్ సురేష్ సేమవాల్, ఉత్తర్‌ఖండ్ ఛార్‌థామ్ మహా పంచాయ్ మహా సచీవ్ డా. బ్రజేష్ సతీ,బద్రినాథ్ మందిర్ ట్రస్టీ నిషా కాక్రీ,ప్రకాష్ కాక్రీ,లవ్ ఫర్ కౌ ఫౌండేషన్ చైర్మన్ జస్‌మత్ పటేల్,ట్రస్టీ రిధేష్ జాగిర్దార్‌లు బుధవారం అమ్మవారి ఆలయాన్ని సందర్శించి,అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ ట్రస్టీ శశికళ మిశ్రా,మధుర్‌దాస్ పండిత్‌లుకల్సి ప్రత్యేకంగా వారినికల్సి శాలువాకప్పి ఘనంగా సత్కరించారు.

# అభివృద్ధి పనులను పరిశీలించిన కార్పొరేటర్ మంజుల రఘునాథ్ రెడ్డి



చందానగర్,మేజర్ న్యూస్ : చందానగర్ డివిజన్ పరిధిలోని పలు కాలనీల్లో కొనసాగుతున్న అభివృద్ధి పనులు డివిజన్ కార్పొరేటర్ మంజుల రఘునాథ్ రెడ్డి బుధవారం అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. శంకర్ నగర్, సత్య ఎన్‌క్లేవ్, ఫ్రెండ్స్ కాలనీ తదితర ప్రాంతాల్లో డ్రైనేజీ, సీసీ రోడ్డు పనుల పురోగతిని ఆమె సమీక్షించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ అభివృద్ధి పనుల్లో ఎలాంటి ఆటంకాలు లేకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా పనులు వేగవంతంగా, నాణ్యతతో పూర్తి చేయాలని సూచించారు. నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. గడువులోగా పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని కోరారు. డివిజన్‌ను ఆదర్శంగా అభివృద్ధి చేస్తామని ఆమె హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అధికారులు, కాలనీవాసులు పాల్గొన్నారు.



# ప్రమాదకర లేబర్ కోడ్స్‌ను రద్దు చేయాలి : సిఐటియు




నిజాంపేట్ మేజర్ న్యూస్ : కేంద్ర బీజేపీ ప్రభుత్వం తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడ్స్ కార్మికులకు మరణశాసనమని, వాటిని వెంటనే రద్దు చేయాలని సిఐటియు జిల్లా నాయకులు ఎం. చంద్రశేఖర్ డిమాండ్ చేశారు. బుధవారం బాచుపల్లి పారిశ్రామిక ప్రాంతంలో ఈ నెల 12వ తేదీన జరగనున్న దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని సిఐటియు ఆధ్వర్యంలో కరపత్రాల పంపిణీ, ప్రచార కార్యక్రమాలు, నిరసన సమావేశాలు నిర్వహించారు. ఈ సందర్భంగా కోకోకోలా చౌరస్తా, అరబిందో ఫార్మా లైన్, బాచుపల్లి, బొల్లారం చౌరస్తా తదితర పారిశ్రామిక ప్రాంత కూడళ్లలో సమ్మె ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా ఎం. చంద్రశేఖర్ మాట్లాడుతూ నాలుగు లేబర్ కోడ్స్ అమలుతో సంఘటిత, అసంఘటిత కార్మికులు మాత్రమే కాకుండా వారి కుటుంబాలు తీవ్రంగా నష్టపోతాయని అన్నారు. కార్పొరేట్లకు లాభాలు చేకూర్చేలా కార్మిక చట్టాలను కేంద్ర ప్రభుత్వం తన చేతుల్లోకి తీసుకుని, పెట్టుబడిదారులకు అనుకూలంగా మారుస్తోందని విమర్శించారు. లేబర్ కోడ్స్ ద్వారా కార్మికులు సంఘం పెట్టుకునే హక్కు, సంఘటితమయ్యే హక్కు, నిరసనలు, సమ్మె చేసే హక్కులపై కేంద్ర ప్రభుత్వం ఉక్కుపాదం మోపిందన్నారు. ఉద్యోగ భద్రత పట్ల యాజమాన్యాల బాధ్యత పూర్తిగా తొలగిపోయిందని, కనీస వేతనాలు, పర్మినెంట్ ఉద్యోగాల అమలు దెబ్బతిన్నదని తెలిపారు. విచ్చలవిడిగా కాంట్రాక్ట్ కార్మికులను నియమించుకునే విధంగా చట్టాలు రూపొందించారని ఆరోపించారు. అలాగే రోజువారీ పనిగంటలను 8 గంటలకు బదులుగా 10 నుంచి 12 గంటల వరకు పెంచుకునే అవకాశం యాజమాన్యాలకు కల్పించారని తెలిపారు. కార్మికుల శ్రమను, దేశ సంపదను కార్పొరేట్లు దోచుకునేందుకు వీలుగా ఈ లేబర్ కోడ్స్ రూపొందించారని అన్నారు. ఫిబ్రవరి 12న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో కార్మికులు, ప్రజాసంఘాలు పెద్ద ఎత్తున పాల్గొని కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంసీపీఐ నాయకులు రాంబాబు, ఏఐసిటియు నాయకులు దానయ్య, సిఐటియు నాయకులు గోవర్ధన్ రెడ్డి, జోయల్ రాజు తదితరులు పాల్గొన్నారు.

# అక్రిడిటేషన్ వచ్చే వరకు పోరాటం : ఆస్కాని మారుతి సాగర్

నిజాంపేట్ మేజర్ న్యూస్ : కేబుల్ టీవీ ఛానళ్లలో పనిచేస్తున్న జర్నలిస్టులకు అక్రిడిటేషన్ కార్డులు మంజూరు చేసే వరకు తమ యూనియన్ పోరాటం కొనసాగుతుందని తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆస్కాని మారుతి సాగర్ స్పష్టం చేశారు. బుధవారం సూరారం ప్రెస్ క్లబ్ భవనంలో నిర్వహించిన కుత్బుల్లాపూర్ కమిటీ విస్తృత స్థాయి సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. కుత్బుల్లాపూర్ అధ్యక్షుడు సుగ్రీవుడు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో జర్నలిస్టుల సమస్యలపై చర్చించారు. ఈ సందర్భంగా మారుతి సాగర్ మాట్లాడుతూ గతంలో జర్నలిస్టుల కోసం చేపట్టిన సంక్షేమ కార్యక్రమాల ద్వారా సుమారు 23 వేల మందికి అక్రిడిటేషన్లు ఇప్పించగలిగామని గుర్తు చేశారు. జీవో నెంబర్ 103 విడుదలైనప్పటికీ కేబుల్ టీవీ జర్నలిస్టుల సమస్యలు ఇంకా పరిష్కారం కాలేదని, వారికి న్యాయం జరిగే వరకు యూనియన్ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. కుత్బుల్లాపూర్ పరిధిలో ఎన్ని యూనియన్లు ఉన్నా ప్రెస్ క్లబ్ భవనం జర్నలిస్టులందరి ఉమ్మడి ఆస్తి అని పేర్కొన్నారు. పెండింగ్‌లో ఉన్న భవన నిర్మాణ పనులను త్వరలో పూర్తి చేయడంతో పాటు, జర్నలిస్టులందరికీ హెల్త్ కార్డులు వర్తించేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ సమావేశంలో




యూనియన్ రాష్ట్ర నాయకులు శివాజ్, ఉద్దండాపురం వెంకటేష్ గౌడ్, మేడ్చల్ జిల్లా ప్రధాన కార్యదర్శి కోలెపాక వెంకట్, కుత్బు ల్లాపూర్ మాజీ అధ్యక్షులు సుధీర్ మంకాల, గౌరవ అధ్యక్షుడు కృష్ణారెడ్డి, ప్రధాన కార్యదర్శి మాధవ రెడ్డి, కోశాధికారి ఎర్రోళ్ల బాబు, సందీప్, శివ, టెంజు కన్వీనర్ ఎర్రోళ్ల కృష్ణ, కో కన్వీనర్ ఉదయ్, పలువురు యూనియన్ ప్రతినిధులు పాల్గొన్నారు.

# ఘనంగా ముగిసిన ఇండియన్ లైఫ్ స్టైల్ ఫెస్టివల్





హైదరాబాద్,మేజర్ న్యూస్ : హైదరాబాద్ హైటెక్ సిటీ, సైబర్ గార్డెన్స్‌లో ఎం బి ఎఫ్ మిల్లెట్స్ ద బెస్ట్ ఫుడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన రెండు రోజుల ఇండియన్ లైఫ్‌స్టైల్ ఫెస్టివల్ హైటెక్ సిటీ లోని సైబర్ గార్డెన్ లో ఘనంగా ముగిసింది. మిల్లెట్ ఆధారిత ఆరోగ్యకర జీవనశైలి, ఆవిష్కరణలు, వ్యాపార అవకాశాలపై అవగాహన కల్పించడమే లక్ష్యంగా నిర్వహించిన ఈ ఫెస్టివల్‌కు సుమారు 900 మందికి పైగా సందర్శకులు హాజరై విశేష స్పందనను అందించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య వక్తగా మిల్లెట్స్ నేషనల్ మీడియా పోర్టల్ చైర్మన్ ప్రసన్న శ్రీనివాస్ శరకడం పాల్గొని, మిల్లెట్ రంగంలో వేగంగా విస్తరిస్తున్న వ్యాపార అవకాశాలపై సమగ్రంగా వివరించారు. పీఎంఎఫ్ ఏం ఈ సహా పలు ప్రభుత్వ రుణ పథకాలు,



సబ్సిడీలు, ఆర్థిక సహాయంతో మిల్లెట్ ఆధారిత వ్యాపారాలను ఎలా ప్రారంభించవచ్చో ఆయన స్పష్టంగా వివరించారు. కోవిడ్ అనంతరం పెరిగిన ఆరోగ్య చైతన్యం కారణంగా మిల్లెట్ ఉత్పత్తులకు డిమాండ్ పెరిగిందని తెలిపారు. రిటైల్, హోల్‌సేల్, ఎగుమతులు వంటి విభాగాలతో పాటు ప్రాసెసింగ్ యూనిట్లు, తయారీ మోడళ్లు, నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలు, టెక్నాలజీ ఆధారిత శిక్షణలపై కూడా ఈ ఫెస్టివల్‌లో విస్తృత అవగాహన కల్పించారు. మిల్లెట్ రంగంలో కొత్తగా ప్రవేశించాలనుకునే వారికి ఇది ఒక మార్గదర్శక వేదికగా నిలిచింది. “ప్రతి భోజనం మిల్లెట్ భోజనం కావాల్సిన అవసరం లేదు, కానీ రోజుకు కనీసం ఒక మిల్లెట్ భోజనం తప్పనిసరి” అనే సందేశంతో ఆరోగ్యకర జీవనశైలిపై ప్రజల్లో చైతన్యం కలిగించారు. యువత, జెన్ జెడ్ ను ఆకట్టుకునేలా రూపొందించిన 30కి పైగా ఆధునిక మిల్లెట్ వంటకాలు---మిల్లెట్ నూడుల్స్, పాస్తా, మాకరోని, స్వీట్స్---ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఫెస్టివల్‌లో అన్లిమిటెడ్ మిల్లెట్ ఫుడ్ ఎక్స్‌పీరియన్స్ ప్రధాన ఆకర్షణగా నిలిచింది. మిల్లెట్ మదర్స్ కార్యక్రమం కింద 44 మంది మిల్లెట్ మదర్స్ కలిసి వివిధ రకాల మిల్లెట్ వంటకాలను తయారు చేసి సందర్శకులకు వడ్డించారు. మొత్తం మీద ఈ రెండు రోజుల ఇండియన్ లైఫ్‌స్టైల్ ఫెస్టివల్ మిల్లెట్ జీవనశైలి, ఆరోగ్యం, వ్యాపార అవకాశాలపై ప్రజల్లో అవగాహన పెంచుతూ విజయవంతంగా ముగిసింది.



## సీసీ రోడ్డు పనులు ప్రారంభించిన కార్పొరేటర్ సునీత శేఖర్ యాదవ్



మల్కాజిగిరి, మేజర్ న్యూస్ : మౌలాలి డివిజన్ పరిధిలోని సాయినాథపురం మార్కెట్ సమీపంలో సుమారు 40 లక్షల నిధులతో నూతనంగా చేపట్టనున్న సీసీ రోడ్డు పనులను బుధవారం స్థానిక కార్పొరేటర్ గున్నాల సునీత శేఖర్ యాదవ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇటీవల జీహెచ్ఎంసీ కేటాయించిన కార్పొరేటర్ స్పెషల్ బడ్జెట్ లో భాగంగా ఈ పనులు చేపడుతున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు, కాలనీ వాసులు పాల్గొన్నారు

## బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబీన్‌కు కార్పొరేటర్లు ఘన స్వాగతం



మల్కాజిగిరి, మేజర్ న్యూస్ : భారతీయ జనతా పార్టీ జాతీయ అధ్యక్షులుగా బాధ్యతలు చేపట్టిన అనంతరం తొలిసారిగా తెలంగాణ రాష్ట్రానికి విచ్చేస్తున్న నితిన్ నబీన్ కు వినాయక్ నగర్ , నేరేడ్ మెట్ కార్పొరేటర్లు క్యానం రాజ్యలక్ష్మి, కొత్తపల్లి మీనా ఉపేందర్ రెడ్డి లు బీజేపీ నాయకులతో శంషాబాద్ లోని రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానా శ్రయానికి తరలి వెళ్లి ఘన స్వాగతం పలికా రు. ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు ప్రియతం రామకృష్ణ, గౌలీకర్ ఆనంద్, కొత్తపల్లి ఉపేందర్ రెడ్డి, శ్రీనివాస్, ఓం ప్రకాష్, ఆదిత్య, సాయిసురేష్, భరత్ యాదవ్,గోపాల్, సోమనాద్ చారీ, వెంకటేష్, సాయిరాం, శ్యామ్ పాల్గొన్నారు

## బిజెపి జాతీయ అధ్యక్షులకు ఘన స్వాగతం..

మణికొండ , మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 4): బిజెపి జాతీయ అధ్యక్షులుగా నియమితులైన నితిన్ నబిన్ తెలంగాణ రాష్ట్రానికి మొదటిసారి వస్తున్న సందర్భంగా నెక్నాంపూర్‌లోని బిజెపి పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పోలీసుల కృషితో మిస్ అయిన సెల్‌ఫోన్ తిరిగి అప్పగింత

కడ్తాల్, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 04): హైద్రాబాద్ నుండి కొల్లాపూర్ వెళ్తున్న హైద్రాబాద్ బోరబండకు చెందిన అబు తురెబ్ అనే వ్యక్తి మార్గ మధ్యంలోని కడ్తాల్ బస్టాండ్ ఎదుట తన సెల్‌ఫోన్‌ను పొడ గొట్టుకున్నాడు. ఈ మేరకు అదేరోజు కడ్తాల్ పోలీస్‌స్టేషన్‌లో సదరు వ్యక్తి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కడ్తాల్ సి.ఐ గంగాధర్ ఆధ్వర్యంలో పోలీసులు సిఇఐఆర్ ఆన్‌లైన్‌లో పొడగొట్టుకున్న సెల్‌ఫోన్ వివరాలు పొందుపర్చడంతో సెల్‌ఫోన్ సిగ్నల్స్ ఆధారంగా బుధవారం అబుతురెబ్ పొడగొట్టుకున్న సెల్‌ఫోన్‌ను కనుక్కొని పోలీసులు ఆయనకు అప్పగించారు. దీంతో బాధిత వ్యక్తి కడ్తాల్ పోలీసులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. పొడగొట్టుకున్న సెల్‌ఫోన్ కనుక్కునేందుకు సి.ఐ గంగాధర్ ఆదేశాల మేరకు కృషిచేసిన ఎస్.ఐ వరప్రసాద్, కానిస్టేబుళ్ళు రామకోటిలను స్థానికులు అభినందించారు.

## తేరటిపల్లి శ్రీను మృతిపట్ల ఏఎమ్‌సి మాజీ చైర్మన్ సంతాపం

మాడ్గుల, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 04): మాడ్గుల మండలం కొల్కులపల్లి గ్రామానికి చెందిన తెరటిపల్లి వెంకటయ్య కుమారుడు తెరటిపల్లి శ్రీను గతకొంత కాలంగా అనారోగ్యంతో బాదపడుతూ మంగళవారం మృతిచెందగా విషయం తెలుసుకున్న ఏఎమ్‌సి మాజీ చైర్మన్, మాడ్గుల మండల కాంగ్రెస్ అధ్యక్షులు భట్టు కిషన్‌రెడ్డి, కొల్కులపల్లి సర్పంచ్ భట్టు అనురాధరెడ్డిలు బుధవారం శ్రీను మృతదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించినట్లు యువజన కాంగ్రెస్ నాయకులు జెనిగెల దుర్గాప్రసాద్‌యాదవ్ తెలిపారు. అనంతరం మృతుడి కుటుంబీకులను పరామర్శించి ఓదార్చినట్లు ఆయన వివరించారు. నివాళులర్పించినవారిలో ఏఎమ్‌సి మాజీ చైర్మన్, సర్పంచ్ వెంట తెరటిపల్లి రామ్మోహన్ తదితరులు ఉన్నట్లు దుర్గాప్రసాద్‌యాదవ్ వివరించారు.

## ఉర్సుకు ఉత్సవాలకు పూర్తి ఏర్పాట్లు చేస్తున్నాం

### జల్ పల్లి డిప్యూటీ కమిషనర్ బి వెంకట్రామ్

జల్ పల్లి,మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 04): ఉర్సుకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా జిహెచ్‌ఎంసి తరపున అన్ని ఏర్పాట్లు చేస్తున్నాం. వాటర్ వర్క్స్, విద్యుత్, హెల్త్, అగ్ని మపాక, పోలీస్ శాఖ, అధికా రులతో సమావేశం నిర్వహిం చామని, జల్ పల్లి సర్కిల్ కార్యాలయ సిబ్బంది ఉర్సు ఉత్సవాలు ముగిసే వరకు అందు బాటులో ఉంటారన్నారు. మంచి నీటి సరఫరా అందించి, విద్యుత్ అంతరాయం లేకుండా చర్యలు తీసుకుంటామని, అవసర మైతే మొబైల్ ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు చేస్తాం అని తెలిపారు.